19-3-56

Reg No. H 43 Est 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

నంపుటి 9 : సంచిక 78
పేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : సోమవారం
19-3-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

నంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ:

L 100408

గ్రామాలలో విజ్ఞాన మందిరాలు

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర ప్రభుత్వ సమాజ సంపదలు, శాస్త్ర పరిశోధనాశాఖ 1956-61 కాలంలో దేశమంతటా కొన్ని గ్రామాలలో సుమారు 100 విజ్ఞాన మందిరాలను నెలకొల్పుతుంది. ఇవి గ్రామస్థుల ఆరోగ్య, సుఖజీవనాలపై నలహాలు నిస్తాయి.

వ్యవసాయ, ఆరోగ్య విషయాలపై నిత్య సమస్యలపై గ్రామస్థులకు అవి విజ్ఞానాన్ని గరుపుతాయి.

రాష్ట్రాలపునర్నిర్మాణ బిల్లుపై ఏప్రిల్ 10నుండి శాసనసభచర్చ

తోటల అభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో 9 కోట్ల కేటాయింపు

అఖిలభారత ద్రాక్షపండ్ల ప్రదర్శనంలో కేంద్రఉపమంత్రి శ్రీ కృష్ణప్ప వెల్లడి

హైద్రాబాద్, మార్చి 18

కేంద్రప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రథమ అఖిలభారత ద్రాక్షపండ్ల ప్రదర్శనం సందర్భంలో నేడిక్కడ ప్రసంగిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఉద్యానవన కృషికి తగు ప్రాధాన్యము యివ్వబడిందని క్రొత్తతోటల ఏర్పాటుకు, పాత వాటి పరిరక్షణకు 9 కోట్ల రూపాయలు కేటాయించబడినవని అన్నారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు బహుమతుల్ని పంచుతూ ఉద్యానవన కృషిని వ్యవసాయం, కోళ్ళ పరిశ్రమ మున్నగు వాటితో సమానంగా పెంపొందించాన్నారు.

భారతదేశంలో యిట్టి ద్రాక్షపండ్ల ప్రదర్శనం జరగడం యిదే ప్రథమప్రయత్నం. 62 కాలాలూ కు 225 ఎంట్రీలు వచ్చినవి. అందు హైద్రాబాదు నుండి 125 వచ్చినవి. 8 రాష్ట్రాలు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నవి. ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఏర్పాటు చేయబడిన ఈ ప్రదర్శనం ముఖ్యమంత్రి బహుమతి ప్రదానంతో నిన్న సాయంత్రము సమాప్తమయినది.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు తన ప్రసంగంలో వ్యవసాయ తరగతుల నుండి బయటికి వచ్చిన కొందరు యువకులు విద్యాభ్యాసానంతరం వ్యవసాయాన్ని స్వీకరిస్తే తమ చేతులకు మట్టి అంటుబడదని భావిస్తారని పేర్కొని, ఆ వైఖరిని నిరసించారు. వ్యవసాయం పరీక్షశాస్యులకు మాత్రమే ఉద్దేశింపబడినది కాదని, విద్యావంతులకు వ్యవసాయంపట్ల శ్రద్ధ కల్గించడానికి తగు కృషి జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. విద్యావంతుడైన వ్యవసాయదారుడు వ్యవసాయంలో కిట్టనివాన్ని తెగలడు. వ్యవసాయం తేనదేం భారతదేశం పురోగమించదు.

భారతదేశంలో వందలాది సంవత్సరాలకు పూర్వం నుండే ద్రాక్షపండ్ల సేద్యం జరుగుచున్నదని, అయితే అది శాస్త్రీయ పద్ధతులలో జరగేది కాదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు రైతులు సహాయం చేయడానికి, అధికోత్పత్తికి భారతప్రభుత్వం చర్యల్ని తీసుకొంటున్నది.

కాయకష్టం చేయడం చాల అవసరమని పేర్కొంటూ, కాయకష్టంచేసే పనులలో నిర్దేశకాలము గడపిన తరువాతనే విద్యార్థికి డిగ్రీ యివ్వాలని తన అభిప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు.

వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్‌ను గురించి ప్రస్తావించి, భారతదేశంలో అనేక గ్రామాలున్నవనీ, ప్రతి గ్రామంలో సహకార మార్కెటింగ్ సొసైటీలను నెలకొల్పడానికి చాలాకాలం పడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కాని ఈ రంగంలో ప్రయత్నం జరిగింది. ముఖ్యమంత్రి బహుమతుల్ని పొందిన వారిని అభినందించి, వ్యవసాయ పరిశోధన భారత కౌన్సిల్ చేస్తున్న కృషిని ప్రశంసించి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా ఇండియా యీ విషయంలో చాల పురోగమించగలదని ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీ కృష్ణప్ప ప్రసంగం

కేంద్రప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తూ పట్టణంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయబడనున్న వివిధ పండ్ల ప్రదర్శనాలలో యిది మొదటిదన్నారు. దేశంలో పెరిగే అన్నిరకాల పండ్లూ ఈ ప్రణాళిక క్రింపకు వస్తాయన్నారు. ప్రతి పదేండ్లకూ ఒక నిర్ణీత స్థలపు ప్రదర్శనం తిరిగి వస్తుంది. మొదటి పదేండ్ల కాలానికి ఈ ప్రణాళికకు రు. 3,68,000 కేటాయించబడినవి.

ప్రపంచంలో మరే యితర పండ్ల కంటె ద్రాక్షఫలాలు ఎక్కువ భూమిలో పైరబడుతున్నవని అయినన్నారు.

ధాన్యాల ఉత్పత్తిపట్లనే శ్రద్ధ అంతా కేంద్రీకరించి బడటంవలన పండ్లు, కాయగూరల సేద్యం చాల వరకు నిర్లక్ష్యం చేయబడినట్లు శ్రీ కృష్ణప్ప అన్నారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఉద్యానవనకృషికి తగుస్థానం కల్పించబడలేదని అందువలన ద్వితీయ ప్రణాళికలో దీనికి యివ్వాల్సిన స్థానం యివ్వడం జరిగిందని అయినన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికపూర్తి అయ్యే సరికి మరో 10 శాతి భూమి తోటల క్రిందకు వస్తుందని, పంటకూడ 10 శాతి పెంపొందుతుందని అయిన ఆశాభావం వెలిబుచ్చారు.

దేశవిభజనకు ముందు 4170 ఎకరాల భూమిలో ద్రాక్షపండ్లు పెరిగేవని, అందు 2710 ఎకరాలు పాకిస్తాన్‌కు పోయినవని అయినన్నారు. దానితో ఇండియాకు 1420 ఎకరాలు మాత్రమే మిగిలినవి. భారతదేశానికి ప్రతివిడా 8000 టన్నుల ద్రాక్షపండ్ల అవసరం కాబట్టి, ప్రస్తుతి ఉత్పత్తి సరిపోదని అన్నారు. అందువలన చాల దేశాలనుండి ముఖ్యముగా ఆఫ్ఘనిస్తాన్ నుండి ద్రాక్షపండ్లు దిగుమతి అవుతున్నవి. వ్యవసాయపరిశోధన భారతీయ కౌన్సిల్ ఈ పరిస్థితిని గుర్తించినది. ఉత్తమమైన క్రొత్తరకాల ద్రాక్షపండ్లను పండించడానికి యిప్పటికే ప్రణాళికలు సంధించారు అయినవని అయినన్నారు.

గ్రామాలలో ద్రాక్షపండ్లను పండించడం ఒక ముఖ్యపరిశ్రమ కావాలని అయినన్నారు. దానివలన కుటుంబానికి పూర్తి పనికలుగుతుంది. వ్యవసాయ కుటుంబాలనుండివచ్చిన విద్యావంతులంతా వ్యవసాయవృత్తి ప్రాధాన్యం దృష్ట్యా దానిని విడువరాదని అయిన విజ్ఞప్తి చేశారు. కోళ్ళపెంపకంలో కూడ శ్రద్ధవహించాలనిఅయినరైతులకువిజ్ఞప్తి చేశారు.

బహుమతుల వివరాలు మొత్తం నేడు రు. 1500 విలువైన రొఖ్కపు బహుమతులు, సర్టిఫికేట్లు యివ్వబడినవి. బహుమతులలో అధిక భాగాన్ని బొంబాయి గెలుచుకొన్నది. మైసూరుకు ద్వితీయస్థానం, హైద్రాబాదుకు తృతీయస్థానం వచ్చినవి.

ఉన్నాసయా పశ్వవిద్యాలయ ఎగ్జాక్ కిషెందనశ్రీ-కె. మోహన్ ప్రదర్శనంలోని ఉత్తమ పండుగాను బహుమతి లభించినది. ఆ పండుపేరు అనాబిషాహి.

అన్నిరకాల ద్రాక్షపండ్లలోని అధికోత్పత్తిని సాధించినందుకు హైద్రాబాద్ నిజాం ప్రకటించిన బహుమతి ట్రాఫీలూనాలని బొంబాయి ప్రభుత్వ హార్టికల్చరిస్టుకు లభించినది. ప్రభుత్వేతరులు, నారుమడుల బహుమతిమాడ పైవారికే లభించినది. రెండవ ఉత్తమ పండుకై వారిల్ మిక ప్రదర్శన సొసైటీ (హైద్రాబాద్) ప్రకటించిన బహుమతిమాడ బొంబాయిహార్టికల్చరిస్టుకే వచ్చింది.

ద్రాక్షపండ్లతో చేసే తినబండారాలకు ప్రథమ బహుమతి ఆగా పూరాకు చెందిన హైదర్ అలీమిర్జాకు వచ్చినది. ఆయన "అంగూర్ ఘర్" తయారు చేశారు.

హైద్రాబాద్ వ్యవసాయశాఖ నిర్వహించిన డైరెక్టరేట్ హోటిలో కలుపబడిన వారికికూడ బహుమతులు పంచబడినవి.

వ్యవసాయ పరిశోధన భారతీయ కౌన్సిల్ అడిషనల్ కార్యదర్శి శ్రీ ఎస్. కె. మిర్చందని పందిన సమర్పణంతో ఉత్సవం ముగిసింది.

నూతనరాష్ట్రమంత్రిమండలిలో తెలంగాణకు 40 శతిప్రాతినిధ్యం ముంటుందని ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్రపతి ఉత్తర్వురూపంలో ప్రాంతీయ మండలి, రక్షణల కల్పన

హైద్రాబాద్, మార్చి 18

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు ప్రతి రాష్ట్రప్రభుత్వానికి చేరినదని, రాష్ట్రశాసనసభ ఏప్రిల్ 10వ తేదీనుండి నాలుగు రోజులపాటు ఆ బిల్లుపై చర్చ జరుపుతుందని నేడు ఢిల్లీనుండి యిక్కడకు తిరిగివచ్చిన హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ వెల్లడించారు.

ఆంధ్ర - తెలంగాణరాష్ట్ర మంత్రివర్గంలో తెలంగాణకు 40 శతి ప్రాతినిధ్యం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి సంకల్పించబడినప్రాంతీయమండలి, ప్రజలకు కల్పించే యితర రక్షణలు రాష్ట్రపతి ఉత్తర్వు రూపంలో కల్పించబడుతాయని రామకృష్ణారావుగారన్నారు.

ఆంధ్ర తెలంగాణలో తెలంగాణకు కల్పించబడే రక్షణలు, ప్రాంతీయ మండలాల ఏర్పాటు మున్నగునాటి వివరాలను రూపొందించే సందర్భంలో కేంద్రప్రభుత్వ పెద్దలపై శ్రీ రామకృష్ణారావు గారు ఢిల్లీ వెళ్ళిన వారితరులకు పదితిమే.

అదే సందర్భములో ఢిల్లీ వెళ్ళిన ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డిగారలు రేపు సోమవారం విమానంలో హైద్రాబాదుకు తిరిగి వస్తారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావుగారు సోమవారము ఉదయమే రైలులో హైద్రాబాదుకు వస్తున్నారు.

లీనీకరణ జరిగితే

బ్రహ్మాండమైన ప్రజోద్యమం జరుగునని వామపక్షాల హెచ్చరిక

కలకత్తా, మార్చి 18

బెంగాల్-బీహార్ రాష్ట్రాల లీనీకరణ ప్రతిపాదన అమలుజరిపితే బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం తలెత్తి ఆ ప్రతిపాదన అమలుజరుగకుండా చేస్తుందని వామపక్షాల ఐక్య సంఘం నేడు హెచ్చరించినది.

నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రముఖ వామపక్ష నాయకులు ఈ విషయమై ఉపన్యాసం చేస్తూ రాయ్ పిన్లా ప్రతిపాదన బెంగాల్‌కు చాల నష్టదాయకమని, దాన్ని అమలుజరిపే నోరికి తీవ్ర ప్రతిఘటన తప్పదని పేర్కొన్నారు.

1956 ఫిబ్రవరి వరకు రాష్ట్ర గ్రంథాలయములో 1160 పిల్లలలో కలిపి 19380 చదువులు నభ్యర్థిస్తే పిల్లలకిచ్చిన 1880 పుస్తకములలో కేవలం 15,500 పుస్తకములు ఇండ్లకియబడినవని తెలియుచున్నది.

శాఖాహారులు గ్రుడ్లు తినాలి

శ్రీ కృష్ణప్పనలహా

హైద్రాబాద్, మార్చి 18

రోజుకు ఒకటిరెండు కోడి గ్రుడ్లను తినవలసిందిగా శాఖాహారులతోసహా అందరికీ నేడు కేంద్రప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప సలహా యిచ్చారు. గ్రుడ్లలో పోషక పదార్థాలన్నీ ఉన్నాయని, తగు పాల సరఫరాలేని ఈ దేశంలో బలమైన జాతి నిర్మాణానికి అవి చాలఅవసరమని ఆయనన్నారు.

అఖిలభారత ద్రాక్ష పండ్ల ప్రదర్శనం సందర్భంలో ప్రసంగిస్తున్న శ్రీకృష్ణప్ప, తాను 150 కోళ్ళగల ఒక కోళ్ళపరిశ్రమను నిర్వహిస్తున్నానని, అవి తినకు రోజుకు 80 గ్రుడ్లను యిస్తున్నవని వెల్లడించారు. ఈ కోళ్లలో పుంజులు లేకుండగనే కోడిపెట్టలు గ్రుడ్లు పెడుతున్నవనిఆయనన్నారు. శాఖాహారమైన గ్రుడ్లు కూడ లభించవచ్చు.

గ్రుడ్లను శాఖాహారంగా పేర్కొంటూ భగవంతుడొక తీర్పు యిస్తే శాఖాహారులకు చాలసౌలభ్యం కలుగునన్నారు.

(యు-పి-ఐ)

ఎసిపి.దేండ్లలో దేశం సాధించిన ప్రగతి

లార్డ్ మౌంట్ బాటన్ ప్రశంస

బొంబాయి, మార్చి 18

ఢిల్లీ నుండి నేటి ఉదయం యిక్కడికి వచ్చిన భారతదేశ కడసారి బ్రిటిష్ గవర్నర్ జనరల్ అయిన లార్డ్ మౌంట్ బాటన్ గత 8 సంవత్సరాలలో ఇండియా సాధించిన ప్రగతికి గాను భారత ప్రజల్ని అభినందించారు.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ తన గౌరవార్థం కమలా నెహ్రూ పార్కులో ఏర్పాటుచేసిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ మన ఉభయదేశాలమధ్యగల సుహృద్భావ, సహకార భావాలపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

బ్రిటిష్ నౌకాధిపతిగా భారతదేశంలో వారంరోజులపాటు నౌకాశ్రయాలను పరిశీలించే నిమిత్తము యిక్కడికి వచ్చినట్లు పేర్కొని, భారతదేశ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను బ్రిటిష్ వ్యాపారులు, పరిశ్రమలు చాల శ్రద్ధగా పరిశీలిస్తున్నారని మౌంట్ బాటన్ అన్నారు.

మౌంట్ బాటన్ దంపతులు యిక్కడికి రాగానే, గవర్నర్ డా॥ మోహన్‌లాల్, ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, తదితర అధికార, అనధికార ప్రముఖులు స్వాగతమిచ్చారు. రాజభవనము నుండి కమలా నెహ్రూ పార్కుకు వచ్చేటప్పుడు వేలాది ప్రజలు రోడ్డుకిరువైపులా చేరి హర్షధ్వానాలు చేశారు.

బొంబాయి మేయర్ శ్రీమతి సులోచనా మోడి, సన్మానపత్రాన్ని చదివిన వెంటనే, లార్డ్ మౌంట్ బాటన్ తన ప్రసంగాన్ని చదివారు.

భారత నౌకాదళానికి ఉజ్జ్వల భవిష్యత్తు

మౌంట్ బాటన్ అతిరుచాత బొంబాయి నౌకాదళాన్ని సందర్శించినప్పుడు భారత నౌకాదళానికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నదని అన్నారు. అన్నిరంగాలలో అభివృద్ధి కనపడుతున్నదన్నారు.

బెంగాల్-బీహార్ లీనీకరణకు

పి. సి. సి. ఆమోదం

భారత సరిహద్దులో పటిష్ఠమైన రాష్ట్రం ఏర్పడగలదట

కలకత్తా, మార్చి 18

పశ్చిమబెంగాల్-బీహార్ రాష్ట్రాలను తిరిగి ఏకంచేయాలనే ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రతిపాదనను నేటి ఉదయం యిక్కడజరిగిన ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ పెద్దమెజారిటీతో ఆమోదించినది.

బీహార్ శాసనసభ ఈప్రతిపాదనను లోగడనే ఆమోదించినది.

ఈ ప్రతిపాదనను ప్రస్తుతానికి నిలిపివేయాలని కోరుతూ శ్రీ డి. ఎన్. ముఖర్జీ ప్రతిపాదించిన తీర్మానాన్ని మీరున్నరగంటల చర్చ అనంతరం ఎత్తివేసి బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ తోసివేసింది.

ఈ ఉభయరాష్ట్రాల లీనీకరణ ఆవశ్యకతను ప్రజలకు నచ్చజెప్పి వలసిందిగా ఈమేరకు కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేసినది.

ఈ ఉభయరాష్ట్రాల లీనీకరణ వలన నిరిమ్నాన్ని ఎదాలు సమసి వాడమగాక భారతసంఘంలో బలిష్ఠమైనరాష్ట్రం ఏర్పడగలదని ప్రదేశ్ కాంగ్రెసు పేర్కొన్నది.

ఎల్లోరా గుహల స్పెషల్ ఆఫీసర్ సేన్ గుప్త గుహలలోని వివిధ భాగాల చూపి వాటి విశేషాల ప్రతినిధి వర్గానికి వివరించారు.

ప్రతినిధివర్గ సభ్యులు సోమవారం ఔరంగాబాదు నుండి ఐదు వార్తా పత్రికల మాటమ ప్రతినిధిఅగు హెచ్. డబ్ల్యు. ఎల్లర్ బిన్స్, లిబరల్ వార్తా పత్రిక విదేశ వార్తల సంపాదకుడు డాక్టర్ ఎ. ఎల్. కాన్‌స్టాండ్ సుంరియు ఒకదిన పత్రిక విదేశ వార్తల సంపాదకుడు హాన్స్ బ్రోన్ బోస్టు.

భారత ప్రభుత్వ ప్రెస్‌బ్యూరోకు చెందిన పండో కె. ఈ ప్రతినిధి వర్గాన్ని మనచేశంలో త్రిప్పుతున్నారు.

భారతదేశంలో కొన్ని వందేల సంవత్సరాలక్రితమే ఇట్టి శిల్పాలు చెక్కబడి ఉండుట. వీనిలో ఉట్టిపడుతున్న సౌందర్యాన్ని చూచి ఈ ప్రతినిధివర్గం ముగ్ధురాలయినది.

తమ పర్యటన కేవలం ఆహ్లాదకరమైనదేకాక విజ్ఞానాత్మకమైనదని భారత ప్రజలు అనాడే ఎంత ఉదాత్తమైన భావాల కలిగి ఉన్నారో ఇవి విశదంచేస్తున్నవని భారతదేశమంతా ఈ గుహలవలెనే ఎరమ పవిత్రమైనదిగా ఉన్నదని ప్రతినిధివర్గనాయకుడు వివరించారు.

నెదర్‌లాండ్ పత్రికా ప్రతినిధివర్గం

ఎల్లోరా గుహల సందర్శన

ఔరంగాబాదు, మార్చి 18

భారతదేశంలో ప్రస్తుతం అయిదువారాలపాటు పర్యటిస్తున్న నలుగురు సభ్యులనెదర్లాండ్ పత్రికా ప్రతినిధివర్గం బొంబాయినుండి మార్చి 11వ తేదీన చిలకలతానా విమానాశ్రయంలో దిగినది. ఈ ప్రతినిధి వర్గాన్ని టూరిస్టు ఆఫీసర్ శ్రీ కె. ఎస్. పి. సాంత్రిన్ మరియు శంకర్‌లాల్ పటేల్ ఆహ్వానించారు.

ప్రతినిధివర్గ సభ్యులు ఒక రోజు ఎల్లోరా గుహలచూస్తూ గడిపారు.

జూలైలో ప్రధాన నెహ్రూ అమెరికా పర్యటన

కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశానంతరం వాషింగ్టన్ వెళ్ళేసూచన

వాషింగ్టన్, మార్చి 18

భారతప్రధాని శ్రీ నెహ్రూ జూలై ప్రారంభంలో అమెరికా పర్యటనకు బయలుదేరుతారని అతివిశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

జూన్‌మాసాంతంలో లండన్‌లో జరిగే కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశంలో పాల్గొన్నతరువాత ఆయన వాషింగ్టన్‌కు బయలుదేరి వెళుతారని తెలుస్తున్నది.

అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రధాని నెహ్రూను ఆహ్వానిస్తూ తేదీని ఉభయులకూ వీలుగా నున్న సమయానికి విడిచిపెట్టారు.

జూలైలో భారత పార్లమెంటు సమావేశం వుండదు. అమెరికా అధ్యక్షఎన్నిక సరంబంధూడ ప్రారంభం కాదు. అందువలన ఉభయులకూ వీలుగా వుంటుంది.

పాకిస్తాన్ సాయుధ బలం

హెచ్చించుకోవడం ఆందోళన కరమని శ్రీ నెహ్రూ

లండన్, మార్చి 18

భారతప్రధాని నెహ్రూ 'సండే టైమ్స్' విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ సాయుధ బలాన్ని పెంచుకోవడంవల్ల అత్యంత ఆందోళనను ప్రకటించారు.

పాకిస్తాన్ సాయుధ బలాన్ని హెచ్చించుకోవడంవలన ఇండియా కూడ తన బలాన్ని హెచ్చించుకోవలసిన పరిస్థితి వచ్చినదని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే పాకిస్తాన్ దాడికి ప్రయత్నిస్తున్నదని శ్రీ నెహ్రూ నూచించలేదు. కాని భారతదేశ రక్షణకు తగు శ్రద్ధగైకొనాలని ఆయనన్నారు.

హైద్రాబాద్ రాష్ట్రములో పంటల పరిస్థితి

కొన్ని తావుల్లో నీరు మరియు పశుగ్రాసం కొరత

నిజామాబాద్, మెదక్, బీదర్ జిల్లాలలో చెరకు కోతకు సిద్ధమైనది. రాబిపంటల కలుపుతీసి నీటికట్టడబడుతున్నది. నల్లగొండజిల్లాలోని సూర్యాపేట ప్రాంతంలో జాబీపంటకు పురుగుతాకినదని చెప్పబడుతున్నది. నల్లగొండ జిల్లాలోని రామన్నపేట వరంగల్ జిల్లాలోని జనగామ తాలూకులందుటికొరత కాన్పిస్తున్నది వచ్చే ఖరీఫ్‌కై భూమిదున్ను చేయబడుతున్నది. ఆదిలాబాదు జిల్లా ఉట్నూర్, నాందేడ్ జిల్లా హదీగామ్, బీదర్ జిల్లా నారాయణ్‌ఖేడ్‌లలో పశుగ్రాసపు కొరతగలదు.

నల్లగొండ జిల్లా భువనగిరి, కరీంనగర్, మరియు రాయచూర్ జిల్లాలోని లింగ్స్‌గూర్‌లో పశువులకు రోగము తగులుచున్నవి.

7-4-56 శనివారం సా॥ 6-30 గం॥

ఆర్. టి. ఆర్. సి. సహాయార్థం

మెహదీజంగ్ స్టేడియంలో

(ముషీరాబాద్)

ప్రఖ్యాత సినీ సంగీత దర్శకుడు.

శ్రీ ఘంటసాల పాటకచేరి

టికెట్ రేట్లు:- సోఫా రు. 5/-, కుర్చీ రు. 3/-. 2/-, గ్యాలరీ రు. 1/-

భూదాన సాహిత్య ప్రచారసమితి

హైద్రాబాద్‌లో స్థాపనకు నిర్ణయం

హైద్రాబాద్, మార్చి 18

ఈమధ్య శ్రీధర్ వామన్‌నాయక్ ఇంట జరిగిన సమావేశంలో హైద్రాబాద్ భూదాన సాహిత్యసమితి అను ఒక సంస్థను ఈ ఏప్రిల్ మొదటితేదీ నుండి ఏర్పరచుటకు నిర్ణయం జరిగినది. దీనిని ఏర్పరచు ఉద్దేశాన్ని బనారస్ రాజఘాట్‌లోని సర్వసేవా సంఘం అంగీకరించినది.

కొత్తగా ఏర్పరచబడే ఈ సమితి రాష్ట్రంలో భూదాన మరియు సర్వోదయ సాహిత్యాన్ని వికీర్ణంచగలదు. హిందీ పుస్తకాలను ఉర్దూ మరియు తెలుగు భాషలలోనికి అనువాదం చేయించగలదు.

ఈ సమితి సంచాలకుడుగా శ్రీ రామకృష్ణధూత్ నియమింపబడినాడు. ఉపసంచాలకుడుగా బిద్రీదాస్ చౌదరీ ఉంటారు. ఇతరసభ్యులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, టోకర్‌సి భాయ్‌కపాడియా సంచాలక్ తెలుగు సాహిత్యసమితి. ఆంజనేయ శర్మ, రఘువీరరావు, ఇంకా డా॥ బి-ఎస్ మేల్కోట్టే, శ్రీధర్ వామన్ నాయక్ ల సభ్యులుగా తీసుకొనవలెనని ఉద్దేశింపబడుతున్నది.

ఏప్రిల్ 18వ తేదీన హైద్రాబాద్ నుండి విద్యార్థుల పదయాత్ర ఒకటి తీయబడినది. మే ఆఖరు వారంలో కంజీవరంలో జరుగబోయే సర్వోదయ సమ్మేళనానికి హైద్రాబాద్ నుండి విద్యార్థులజట్టు ఒకటి వెళ్లగలదు. విద్యార్థులపదయాత్రలనాలుగు వారాలపాటు సాగుతుంది. హైద్రాబాద్ నగరంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు భూదానవారం జరుపబడుతుంది. అప్పుడే విద్యార్థుల శిబిరం ఆరు కోణాలపై తెరువబడుతుంది.

ఉపాధ్యాయుల నిరాహార దీక్ష

హైద్రాబాద్, మార్చి 18

ప్రభుత్వ నియమిత కాలములో ప్రాంతీయభాష పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదని విద్యాశాఖ 470 మంది ఉపాధ్యాయులను ఉద్యోగముల నుండి తీసివేసినవిషయములో శ్రీయుతులు రామసింగ్, వహీద్ అలీమూడు రోజులనుంచి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ ఆఫీసుకు ఎదురుగా నిరాహారదీక్షను పూనారు.

(ఎ.ఎన్.ఎస్.)

ఆగుడు ఆత్మహత్య చేసుకొనకుడు

క్రొత్త వయస్సు, క్రొత్త బలము అపేక్ష మీరు బ్రతుకగలందులకు ఆపివేయును.

మీరు ఈ నాడే (డాక్టర్ చోహాన్‌తో కలిసి బలము ఆరోగ్యము వయస్సు పొందుడు (ముఖ్యమైన చికిత్సలు) అంటు రోగము, కొరకుడు పుబ్బసము, శుక్లనష్టము, ఇదియును గాక స్త్రీల యొక్క రహస్య రుగ్మత్తల చికిత్సలును గ్యారంటిగా చేయబడును.

సమయములు ఉ॥ 8, రా॥ 8 వరకు.

కులీప్ మెడికల్ హాల్

శంకర్ పేర్ హోటల్ ప్రక్కన పెట్రోలు పంపు సమీపమున ఉస్మాన్ షాహీరోడు హైద్రాబాద్.

అందమునకు ఉత్తమమైన

వారి చీరెలు

దేశసమైక్యతకు, జాతిఅభ్యుదయానికి

అత్యవసరమైన రాజ్యాంగవిధానం

మెహర్‌చంద్ మహాజన్ (మాజీ భారతప్రధాన న్యాయమూర్తి)

2

స్వపరిపాలనా ప్రాతిపదికలు

స్వాతంత్ర్య సంక్రమణానంతర రాజ్యాంగాన్ని తయారు చేసేప్పుడు అప్పటిపరిస్థితిలో, యిదే- 1935 ఆక్టు మార్గదర్శిని నిర్మాతలు అనుకొని వుండడం అసహజం అనుపించుకోదు. అంటే భారతరాజ్యాంగానికి 1935 ఆక్టు పునాదిరాయివుంది- ప్రాంతాల నిర్ణయం ఆవంశపేపట్టింది. విలీనప్రాంతాలకి, రాష్ట్రాలకి రాజ్యాల సౌకర్యాలు కలిగింపబడ్డాయి. వీనికిపరిపాలనాధికారాలను ప్రసాదిస్తూ శాసనసభాధీన ఆధిపత్యం యివ్వబడింది.

పార్లమెంటు సర్వాధిపతి అయినా శాంతిభద్రతలు, న్యాయపరిపాలనం విద్యా మొదలైన వివిధ ముఖ్యవిషయాలు రాజ్యాలకు అప్పచెప్పబడ్డాయి- ప్రతిరాజ్యానికి, ప్రతిప్రాంతానికి ఒక మంత్రివర్గం- మినిస్ట్రీ, రాజ్యాంగానుకూలమయిన గవర్నరు సౌకర్యం కలిగింపబడింది- క్లుప్తంలో అనాలిఅంటే కొన్ని మార్పులతో 1935 ఆక్టుప్రకారం సమాఖ్యరాజ్యాంగం- ఫెడరల్ కాన్స్టిట్యూషన్- తయారుచేయబడింది.

కొంతికాలానికిపూర్వం- బ్రిటిషు హయాంలో ఒకప్పుడు రాష్ట్రాలకు స్వపరిపాలనాధికారం లేకుండెడిది- మాంటేగు చెమ్స్ ఫర్డు సంస్కరణల ప్రకారం 1935 ఆక్టు ప్రకారం ఈ కొత్త తీర్చబడింది. ఈవిధంగా యేర్పడ్డ పరిపాలనా స్వాతంత్ర్యానికి, రాజ్యాంగరీత్యా ప్రసాదితమైన స్వాతంత్ర్యానికి చాలావ్యత్యాసంవుంటూంది. దీంలో మంత్రివర్గంపై జరుపబడుతూండిన మందలింపులు తొలగింపబడ్డాయి. పరిపాలనానికి గవర్నర్, ప్రెసిడెంటు-రాష్ట్రపతి- నామకార్థపు అధికారులుగా తేల్చబడ్డారు- 1935 ఆక్టు ప్రకారం గవర్నర్ జనరలుకు, పార్లమెంటుకు వుంటూవచ్చిన ప్రత్యేకాధికారాలు 1950 రాజ్యాంగంవల్ల తుడిచివేయబడి రాజ్యాలకే సంపూర్ణాధికారాలు కలిగింపబడ్డాయి.

ఈరీతిగా 1935 ఆక్టు ఆధారంపై తయారుచేయబడ్డ రాజ్యాంగం నిజంగా భారతదేశానికి ఆత్మచే ఆకర్షణతమైన భారతదేశం అభ్యుదయపథాన మయినా? శిఖరశిఖరాలతో విరుచుకపడనున్న ప్రమాదాలనుండి దేశాన్ని జాతిని కాపాడ కలిగేనా? ప్రజలుఆశిస్తూన్న, అభిలషిస్తూన్న అభ్యుదయం సిద్ధిస్తూ ఆదర్శం ఫలించేనా? అనేపేచీ సమస్యలను దేశంలోని రాజకీయవేత్తలు రాజనీతిజ్ఞులు, రాజకీయాభిమానులు అనుభవజ్ఞులు దీర్ఘంగాఆలోచించిసంయుక్తవిధానాన్ని సూచించడంఅత్యవసరం.

భాషావాదం

భారతదేశాన్ని సమగ్ర కారు మేఘం దట్టంగా ఆవరిస్తూన్నది. అది దేశాన్ని భాషవారీగా విభజించడానికి కాంగ్రెసు ఆపేక్షించినట. ఇప్పుడు కాంగ్రెసుఆధిపత్యం వహించడంచేత బ్రిటిషుకాలంలో కోరినదాన్ని నిరవేర్చాల్సిఉంది.

స్వాతంత్ర్యసంగ్రామ సమయంలో నిర్ణయమైన ఉద్దేశాన్ని జరిపిన ప్రచారాన్ని, ప్రజల ఉద్రిక్తపరచిన పద్ధతిని, శత్రువుని జాతిమార్చడానికి పన్నిన [illegible]గాన్ని, స్వాతంత్ర్య సాధ్యాలు [illegible]వంటివేనా అనుకరించాలి ఆనేప్రతిబంధం వుండాలి? వేదాన్ని విన్నగింపచేయడంగానీ, అనుకరించడంగాని జరగవీలుండదు. సంగ్రామకాలంలో ఏర్పడిన నినాదాలు, ఆదర్శాలు, విశ్వాసాలు, పద్ధతులు విజయానంతరం తప్పకుండా ఆచరింపబడడం అరుదు. బ్రిటిషువారికి ప్రతికూలంగా దేశంలో సంచలనం ప్రజలదాకానికి భాషవారీ బట్వాడా ధ్వజం ఎత్తబడింది. పరిపాలనాన్ని నిర్వీర్యపరచడానికీ, బ్రిటిషువారికి డొక్కలో పోటుపొడవడానికీ అది కొమాలస్త్రంగా ఉపయోగించబడింది. ఆవిధానం యిప్పుడు అనుకరణీయంకాజాలదు. దాన్ని వాడడం ప్రమాదం. దేశసమైక్యతకు భాషలవారీ బట్వాడా గొడ్డలిపెట్టు; ప్రమాదపూరితం, భాషాధారంపై ఆధిపత్యాన్నిచలాయిస్తూన్న వారి మగుతనపు నుండి వైటపడడానికీ, భాషోన్మాదులగుచున్నత్రాలనుండి విముక్తిగాంచుటకు ప్రజలు ఆపేక్షిస్తూన్నారు.

ప్రాంతీయ భాషలు నవీనకల్పనలు గాను; యిప్పట్లో పుట్టుకవచ్చినవిఅంతకన్నా గావు; బహుకాలంనుండి వుండేవుంటూన్నాయి. ఇవి బ్రిటిషువారి కాలంలో, అంతకుపూర్వం కూడా అభివృద్ధిచెందుతూనే వచ్చాయి. కుంటుబడలేదు. అవి నిషిద్ధాలు కాలేదు- టాగూరు గీతాంజలిని వంగభాషలో పాడాడు. కేరళిని గంగాధరుడు లోకమాన్యుడు. మరాఠీలో ప్రకటించాడు. పంజాబ్‌లో కబీరుసంగీతాన్ని వినిపించాడు. శంకరుడు సంస్కృతంలో బ్రహ్మతత్వాన్ని పునఃస్థాపనంచేశాడు. దయానందుడు హిందీలో దేశానికినవ్య జీవనాన్ని పోశాడు. మహారచయితలంతా ప్రాంతీయభాషలో రచనా మృతాన్ని అందించారు. ఇవిఅన్నీ భారతీయుల వంశానుగత పితార్జితం రాజకీయులతో యేనాడుకూడా భాగ అంతగటుండలేదు. అందువల్ల యీ ఉన్మాదమే భారతదేశానికిఅపరిచితం.

ప్రాంతీయ వ్యామోహం

భాషాధారంపై బట్వాడా జరిగి యేర్పడే రాష్ట్రాలు దేశసమైక్యతకు పక్కలో బిల్లెం. ఇంగ్లీషు అభ్యాసం వల్లకానీ, సంస్కృత అభిమానంలో గాని ఫలించిన స్వాతంత్ర్యానికీ, దేశంలో హిందీ రాష్ట్రభాషగాస్థిరపడేంతవరకే యీ వ్యామోహాంయాత్రం ఆపడమని ఆహ్వానించు కోవడమే కొరుతూంది. ప్రాంతీయ దురభిమానం ప్రాంతీయ భావేకులవుతకికి ప్రమాదపూరితంగా పరిణమించడంచేత వ్యామోహితులు కలిగించేహానులూ, సంరక్షణలు అర్థంలేని పొట్లుమాటలాతాయి దీనివల్ల కొత్తభావనిత్యం కలుగకమానదు, అదిమధ్యయుగం దానికన్నమించే వుంటూంది. జాతీయత్వంగా దీన్ని శత్రువు పంజాబీ ఆధిక్యముకలిగినగ్రామాల్లో యీనాడైనా చూడవచ్చును. అక్కడే కాదు మరికొన్నిప్రాంతాలలోకూడా తాండవమాడుతూనే వున్నది.

దక్షిణదేశాన్ని చూడండి. బ్రాహ్మణేతరఉద్యమం తీవ్రంగా దుష్పరిణామాలకు దారితీస్తుంది-

రాజకీయపిపాస

రాజకీయనాయకులు అధికారులు తమ ఆధిపత్యాన్ని సాగించుకోడానికి ప్రత్యేక రాజ్యనిర్మాణానికి భూమ్యాకాశాలని వొకటిగాజేసే ప్రయత్నంలోనిమగ్నులైవున్నారు. దీనివల్లతమఅభిమతాలు పొట్లుపోతుంది నెరవేర్తాయని వీరిఆశ. తమపంతాన్ని నెగ్గించుకోడానికి వీరుజరుపుతూన్న వాగ్వాదాలు మహాచిత్రంగా వుంటాయి. ఇంతేగాదు వీరు తమపితార్జితాన్ని పొసగనివారికి బట్వాడాచేస్తూన్నట్టూ అది వొకసమష్టి హింసాపుటంబం అనిగాఉన్నట్టూ, న్యాయస్థానాల్లో జరుగుతూండే దృశ్యాలని, వైముఖ్యభావాలని ప్రదర్శించడం నిజంగా మహాఘోరం.

ఇవంతా ప్రాంతీయ భాషోద్ధారానికీ, ప్రాంతీయసంస్కృతి అభివృద్ధికి జరుపుతూన్నట్టు దేశంలోని సంస్కృతి దీనికివిభిన్నమన్నట్టు ప్రతిపాదించడం కంటూనే వున్నాము దేశంలో, ప్రాంతాల్లో యీవిషయమైచెలరేగుతున్న విపరీతాలనిచూస్తే కలిగిస్తామంటూన్నహామీలతరంగాన్ని పరిశీలిస్తే యిదిఒక అసహనవిషయంగా పరిష్కారంకాజాలని పేచీగా వుంటూన్నట్టు చూపడం ఔతున్నది. సంస్కృతఅభివృద్ధి అనేది మనిషిమారినా మారేదికాదు. అన్నఅభిరుచుల ప్రాముఖ్యముగమనించబడకపోవడం ఖేదావహమే. దీన్ని అమూలాగ్రంగా సాకల్యంగా పరిశీలించుకొని చూస్తే అలవరచుకొన్న రాజకీయపిపాస తృప్తికిజరిగే నాటకమనడం అక్షరాలా సత్యం.

భారతదేశంలో రాజకీయ నాతావరణాన్ని కలుషితంచేస్తూన్న ఈ కారుమేఘాల దాడినుండి యిలాకాపాడుకోవాలి, దీనివల్ల దేశసమైక్యతకు విఘ్నంచే ప్రమాదంనుండి యెలాతప్పించుకోవాలి అనేముఖ్యప్రశ్నల్ని విడదీయటం అత్యవసరం. దీన్నిగమనించక అలాగే వదలేస్తే మళ్ళీ భారతదేశానికి రాజకీయ దాసత్వం ఆపాదించవచ్చును. లేదా దేశం ముక్కలు ముక్కలై తుక్కలుతుక్కలుచింపిన విస్తరిమల్లె గావచ్చును. వివిధఆదర్శాలు, ఉద్దేశాలుకలిగిన రాజకీయనాయకులకు ఖేలనాగృహంగా మారవచ్చును; లేదా వివిధవర్గాల, విభిన్నకూటాల పెంకులిండ్లమాదిరి కావచ్చును.

దేశాన్ని సమైక్యం చేయడానికి, రాజకీయంగా యెకఖండంగా పరిణమింపజేయడానికి కంకణంకట్టుకొన్న అధిష్ఠానవర్గం వివిధరాజ్యాల మంత్రిమండలుల విశ్వాసాలని చూరగొనిన పక్షాన దేశంగతి యేమయ్యేనీ అనే సందేహం క్షేమం కలుగనందరిని బాధిచకతప్పదు. కొన్ని రాజ్యాలు కమ్యూనిస్టుల పంథాలో మరికొన్ని పీ-యు-సీ- విధానంలో, ఇంకాకొన్ని జనసంఘమో లేదా హిందూమహాసభాధీనమైపోతే దేశానికి గతియేవిధంగా పరిణమిస్తుంది? ఆయారాజ్యాలలో ఆయారాజకీయవర్గాలు బలిష్ఠమైన అధిష్ఠానవర్గం పలుకుబడి కుంటుపడిపోవడమేకాక దానిమాటనే అసలుపనిచ వీల్లేకుండును. దీనిలో పరస్పరఘర్షణామర్షణలు తప్పవు. అలాంటి విషమపరిస్థితిలోనుండి కాపాడేవర్గం రక్షించుకోవడానికి సమయం మనరాజ్యాంగంలో యేమాత్రంలేదు. ఉన్నాఅని పెర్సిడెంట్ పరిపాలనమే. దీనిలో ప్రజాస్వామ్యం నాస్తి.

భారతరాజ్యాంగం

మనరాజ్యాంగంలో యేమైనా నవకాశంవున్నదా లేదా! పరిశీలించుకోవడం అత్యవసరం. మన రాజ్యాంగాన్ని చూస్తే అది ప్రాముఖ్యమైన సమ్మిశ్రణంగా వుంటూంది. ఒకవేళ బ్రిటిషు రాజ్యాంగాన్ని అనుకరించి ఉంటుందా అనిచూస్తే అది యూనిటరీ పద్ధతి, అక్కడ పార్లమెంటు సర్వాధిపతి; దేశానికి అవసరమైన శాసనాలన్నీ యిక్కడేతయారవుతాయి. దేశంలో పరేశాసనసభలు లేవు: ఏవో కొన్ని అవసరశాసనాల నిర్మించుకొనుప్రత్యేకాధికారాలు కలిగిన ఉపసంస్థలు వుంటాయి: మొత్తం సంయుక్తరాష్ట్రాజ్యం యింగ్లండ్, ఐర్లండ్, స్కాట్లండ్ వేల్సు- పార్లమెంటు అధీనమే. బ్రిటనులో అమల్లోవున్న ప్రజాస్వామ్యం యిలాంటిది. యి దేదినిరసాస్యం ఇక అమెరికాఖండంలోనా వేరువేరు రాజ్యాలు దేనుసేయ రాజ్యాంగాలు అమెరికా సంయుక్తరాష్ట్రాల రాజ్యాంగంసమాఖ్య మానానికివిరా ప్రెసిడెంటుమాత్రం సర్వాధికారిగాగలడు. అక్కడి గవర్నరులు మనదేశంలోని మాదిరి నామకార్థంవారుగానీ, పట్టప్రదానోత్సవాల బహుమతులుసాధించి సభలజరుపు అధ్యక్షులుగా గానీకారు. అక్కడి ప్రత్యేకవిధానాలపైరాజ్యాల నిర్మాణం జరిగింది. దానికిప్రత్యేక ఆదర్శంయేర్పడివుంటుంది.

భావిసూచన

దేశాన్ని పచ్చేప్రమాదం నుండి కాపాడడానికి సూచిస్తూన్న ఈఅంశాన్ని రాజనీతిజ్ఞులు, దేశక్షేమాభిలాషులు దీర్ఘంగా ఆలోచించడం అత్యావసరం. రాజ్యాంగాన్ని సవరించాలి దేశ లో యూనిటరీ పరిపాలనాన్ని అమలుపరుచాలి. పార్లమెంటు సర్వాధిపతిగా నిర్ణీతంకావాలి. కేంద్రంలో ప్రధానామాత్యుడు, మంత్రిమండలి యేర్పడాలి, దేశంలోయేర్పడివున్న స్వపరిపాలనా రాజ్యాలు, వాని శాసనసభలు రద్దుకావాలి. దేశాన్ని యీవిధంగా యేకైకరాజ్యంగామార్చాలి. పరిపాలనాసౌలభ్యానికి దేవాన్ని వివిధమైన యూనిట్లుల్లో విభజించాలి. ఈయూనిట్లుపరిపాలనం సలహాసంఘాలు లేక ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సహాయంలో గవర్నరువల్ల జరుగాలి. ప్రధానామాత్యులైన నెహ్రూగారు దేశం ఏకైఖండంగా యేర్పడడం అపేక్షనీయమేకాని ప్రస్తుత పరిస్థితులలో అలా వీల్లేకుండాఉన్నదని సెలవిచ్చారు

రాజ్యాల పునర్వ్యవస్థీకరణసంఘువారు ప్రజలఅభిప్రాయాన్ని సేకరించి యీవిధానాన్ని సూచించారు. కాని పరిస్థితులు మితిమీరిపోవటంవల్ల సమాఖ్యపద్ధతినుండి యూనిటరీపద్ధతికి తేవడం రాజకీయంగా కొంతకష్టంగా వుంటూంది.

నాయకుల కర్తవ్యం

ఇంతవరకు రాజ్యాలల్లో రాజకీయ వాన్ని, అపారసౌకర్యాలని అనుభవిస్తూన్న రాజకీయ నాయకులుగానీ, రాజకీయవర్గాలు కాని తమపలుకుబడిని ఆధిపత్యాన్నీ, నాయకత్వాన్ని వదలుకోడానికి సిద్ధంగావుండరనడం నిశ్చయమే వీళ్ళకి జీవితంలో యిలాంటి అవకాశమే యింతవరకు సంభవించలేదు. ఈ ఏకుయేళ్ళల్లో వీరికిదిత్రమచితంగా వస్తగతమైంది. వీరంతాతమ గౌరవాదరణలనీ, టీకాటాకుని వదలుకోడానికి తేకపోవడమేగాక దీన్ని పన్నుబించడం అంటే తమవాపుగా ఆహ్వానించుకొన్నట్టు బితీయుతుంది. కాని శాస్త్ర సమ్మతయితతో విషయాన్ని పర్యాలోచించుకొంటే, దేశసౌభాగ్య విషయాన్ని హృదయానికి తటస్థింపచేస్తే తప్పక త్యాగానికిసిద్ధంగారనికాదు. దేశంకోరకు వీరుసర్వం త్యజించుకొని జైళ్ళకి వెళ్ళివచ్చినవారే. వీరిహృదయంలో ఒక మూలలోనైనా దేశక్షేమాంకురం ఉండేఉన్నది- సదుద్దేశంలేదనలేల్లేదు. కాని నచ్చచెప్పాలి తప్పకుండా సిద్ధంఔతాయి. వీరంతా దేశక్షేమంకలవారే- వీరిలో సేవాసక్తి వశించలేదు. దేశంక్షేమానికనీ దేశసమైక్యతకని వారికి యిదమిత్థంగా స్పష్టపరిస్తే వారిబాధ్యతా వాళ్ళని తప్పక యీవేళ మలించేసేస్తుంది. సందేహంలేదు. దీనివలన ఆవరిస్తూన్న కారుమేఘాలు వీడిపోతాయి.

భాషోన్మాదం విరుగుడు

కేంద్రంలో వొక వాస్తవమైన ప్రజాస్వామ్య మంత్రివర్గం, పార్లమెంటు యేర్పడాలి. దీనివలన నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వవిధానాన్ని అవకాశం వుంటుంది. ప్రజలవోటింగు అధికారం సార్థకమవుతుంది. విశ్వాసంకలిగిన, అర్హులైన రాజకీయవేత్తలకి పార్లమెంటులోస్థానం కలుగుతుంది- అధికసంఖ్యలో చేయతాయి కేంద్రంలోని మంత్రివర్గం పటిష్టంగా వుంటుంది. ఆపరిస్థితి యేర్పడితే దేశంలో పరివిన సమైక్యతకిసిద్ధిస్తుంది. దేశం అభివృద్ధిపథం అవలంబిస్తుంది.

ఈసూచన దేశానికి లాభదాయకమా? హానికరమా? అని పరిశీలించుకోవడమేగాక ప్రజల అవసరాలుఎంతవరకు సహేతుకంగా పరిపూర్తిజెందుతాయనిసహితం మాచుకోవాలి. దేశంలో దేశభిమానాన్ని పుంజీభవింపజేయడమే యూనిటరీపరిపాలనావిధానకర్తవ్యం గాక, దీనివల్లదేశంకొరకే దేశీయుల చావుబతుకులు నిర్ణీతమయి ఉన్నాయనీ, ప్రాణాలైనా ధారబోసి దేశాన్ని కాపాడుకోవడం మనపరమధర్మం. అ పవిత్రభావం దేశీయుల్లో పాదుకొంటుంది. ఈఉద్దేశం యేర్పడడంచేత ప్రజలు తమజీతాలని సదుపయోగపరుచుకొంటారు. జీతాలు సద్వినియోగం ఔతాయి. ఈనాడు పదవులకు ప్రాకులాడే స్వార్థపరులంతా పశ్చాత్తాపపరులై దేశక్షేమానికి దీక్షాపరులౌతారు. వీరి నిస్వార్థకృషివల్ల దేశంలో ఆర్థికవ్యవస్థ ధృఢపత్తరమవుతూ చక్కని సుపరిపాలనం యేర్పడుతుంది.

మంత్రివర్గాల హావభావాలకువీటి ప్రసాదాంలాగా దురుపయోగమయ్యే కొట్లుకొలదిశక్తి మిగిలిపోతుంది. వీటిపైన్నేగాదు రాష్ట్రాల ప్రభుత్వాధికారులపైన, గవర్నరులపైన వారిభావనాలపై, విహారాలకిజరిగే మోటారు వ్యయాలు, వీరిపటాటోపాలకి జరిగే దుబారాఖర్చులు పూర్తిగా తగ్గిపోతాయి. అంటే గవర్నరులపై, వారి పటాటోపాలపై మంత్రులపై, వారి మోటారులపై, భవనాలపై, స్టాఫ్‌పై అంగరక్షకులపైజరిగే ఉద్వ్యయమంతా అభివృద్ధివిషయాలకురించి సద్వినియోగమయ్యే అవకాశంవుంటుంది

ఈనాడు దేశంలో పుట్టెనకుల్లె పుట్టుకవచ్చిన భాషావ్యామోహం దీనితో పూర్తిపేరు లేకుండా అంతమైపోతూంది. తలభారం తగ్గిపోతుంది. రాజ్యాల మంత్రివర్గాలుకాని, రాజ్యాలశాసనసభలు కాని లేనప్పుడు ఈలాంటి పేచీలు కలుగడానికి అవకాశంవుండదు. భారతదేశం రాజ్యాలల్లో విభక్తమవడం, అవి రాజకీయవర్గాలకిఖేలనాగృహాలుగా అవడమే తీసుకుంటాపోతుంది. శాసనాలతయారుచేసేపిచ్చి వుండకుండా ఔతుంది

ఈనాడుచూస్తే ప్రతి శాసనసభ. అవసరానవసరాలుగమనించకయే శాసనాలపై శాసనాలను ప్రజానీకంపైమోపేస్తూన్నది. ప్రజానీకం భరించలేక క్రుంగిపోతూన్నా యాచేవారు లేకుండా అయ్యారు- దేశంలో యీశాసనసభలు తయారుచేస్తూన్న శాసనాలు న్యాయవాదులకుగానీ, న్యాయాధీశులకుగాని తెలిసినట్లు లేదు- శాసనసభలు జీవితసంబంధమైన ప్రతిఅంశపైప్రతి విషయంపై విరామంలేకుండా అనుదినం శాసనాలని పోతపోస్తూనే వుంటున్నాయి. ఏదేశంలో శాసనాలు తప్పుగావుంటాయో ఆప్రభుత్వానికి, ఆపరిపాలనమే పరివిధాని రాజనీతిజ్ఞుల అభిమతం. భారతదేశవిధానం దీనికి విభిన్నం. అవసరం వుండనీలేకపోనీ అమలులోకిరానీ రాకపోనీ శాసనాలు మాత్రం తయారౌతూనే వుంటాయి. ఈవేగంతోనే సంచరిస్తుంటే శాసనాలుఅనేకవికారాలకు దోవగాన లేక భారతదేశం అయోమయం అవడం నిశ్చయం. దేశం మొత్తంపై శాసనాలు తయారుచేసేటప్పుడు, పరిశీలించి ఒకే ఒక శాసనసభ యేర్పడివుండాలి. వాన్ని అమలుపరచడానికీ, సార్థకపరచడానికి దీని అధీనసంస్థలుండాలి. అంతే.

మహాఅసంగతం

ఐతే యీ యూనిటరీవిధానంలో ఒకవిషయం ఉండడంనిశ్చయం. ప్రజలు ఎన్నుకొనే ప్రతినిధులకుపరిపాలనంలో ప్రత్యక్షసంబంధానికి అంతగాఅవకాశంలేనందున ఆది ప్రజాస్వామ్యరహితంగా కొందరికి తోచవచ్చును. దీనివల్ల ప్రజలతోనే ప్రభుత్వంప్పుడదనవచ్చును- కాని నిజంగా సమ్మదయతితో తిలకిస్తే యీశాసనసభలు, యీమంత్రివర్గాలు అన్నీ రాజకీయ నాయకుల తర్కితశాలలనడం నిశ్చయం వీనివల్ల పరస్పర వైమనస్యాలకూ, అపహాసలకూ రాజకీయ సమైక్యతాహిత్యానికీ తావుయేర్పడడం ఆనుదినం కలుగుతున్న అనుభవమే వేరోళ్ళచాటుకున్నది. ఈపద్ధతి ఎంతత్వరలో నశించిపోతే దేశానికి అంతక్షేమదాయకం దేశంలోపుట్టుకవస్తున్న రాజకీయనాయకునివలె జనసామాన్యంయొక్క అభిప్రాయాన్ని యీ శాసనసభలవిషయమై, యీ ధనమర్పినియోగానికి అలవాటుపడ్డ మంత్రివర్గాలనురించి సేకరిస్తే తప్పకుండా అంతాయుక్తకరంగా వస్తోంది- ఆ బూబూ యీపీ అని నమస్కార్లన, నిక్కచ్చిగా అంటారని నాదేశోటన, ప్రజాసంబంధి అనుభవం స్పష్టంగా తెలుపుతున్నది.

ఈనాయకుల అపేక్షిత హస్తాక్షేపంవల్ల, అశాంతిత యెత్తుకడంవల్ల పరిపాలనానికిచుండాల్సిన పటిష్ఠత, అస్థిరతలోపించిపోతున్నది. ఈమంత్రి నిర్గంవారి పరస్పర వైషమ్యాలవల్లనే వ్యవహారాలు పరిష్కృతాలు కాకుండా కార్యాలక్షుదారిమాపడం అవుతున్నది యేళ్ళకొద్ది అభియోగాలు పరిష్కారం కాకపోవడానికిమంత్రులలో ఏర్పడివుండేయనస్పర్థలే కారణం. కాంగ్రెసు అధిష్ఠానవర్గం యీమంత్రులలో పాతుకపోతున్న వైముఖ్యభావాలని సమయింపజేయడానికి, పరస్పర సహనతత్వం పెంపొందింపజేయడానికి, ఏవోఒక రాజ్యంలో సంవత్సరంపొడవునా యీ ప్రయత్నంలోనే కాలంగడుపాల్సివస్తున్నది- ప్రజాభిప్రాయం వోట్లన్నారా అసంభవమనుకొంటేపత్రికల బ్యాలట్ లవలన తెలుసుకోవచ్చును ఏవోకొందరిమంత్రులవిషయంలో యిది అప్రసంగతమానీ లేదా అతిశయోక్తిగానీ వుండం సంభవమే. అంతియూ తాత్కాలిక విషయంఅంతా అసంగతమని వదిలేయవీల్లేదు.

జిల్లాపరిపాలనం

భారత ప్రధానామాత్యులు, యస్-ఆర్-పీ- వార్లు ఈవిధానం అమలులోకితేవడం అనాచరణీయంగా నిశ్చయించారు- అనువిశాలమైవుంటున్న మన భారతదేశంలో యీ యూనిటరీ ప్రభుత్వవిధానం అసంగతమవడం తూడా కద్దు. యిలా నిర్ణయించుకోవడం యెంతకుసబబుగా వుంటుందిఅనే సిద్ధాంతాన్ని నిజ్ఞానవేత్తలు పరిశీలించుకోవడం అత్యావసరం.

పరిపాలనాసౌలభ్యానికి యించుమించుగా ప్రతి దేశం జిల్లా లేక కౌంటీ- తాలూకా- ప్రాతిపదికపై విభజింపబడుతుంటాయి. ఇంకొకయొక్కడ్యూటివ్ ఆఫీసర్ క్రింద వుంచబడడం, యీ ఆఫీసర్‌కి సహాయార్థం కొందరు సబ్ ఆర్డినేటు అధికారులు నియమింపబడడం జనులందరికీ తెలిసిన రహస్యమే. ఈ ప్రతిపదికం యీ విధంగా పాలిత మవడంచేత ఒక కొరతగాని లేక పార్లమెంటు విధానానికి ప్రతికూలంగానీ వుండ వీల్లేదు. సమాఖ్య విధానమే అర్హతను పెంపొందిస్తూన్నజాలం. సలహా సంఘాల రూపాన జిల్లా పంచాయితీబోర్డు సాయంతో జిల్లా పరిపాలనాన్ని చక్కగా నిర్వహించవచ్చును. దేశమంతటి అవసరాలనుపరిపూర్తిజేసే శాసనాల అన్నిటిని పార్లమెంటు తయారుచేయలేకపోవచ్చునన్నది అదనంకూడా గలదు. ఇది కొంతవరకు సహేతుకమేనందేహంలేదు. అవసరాన్ని గమనించి పార్లమెంటు శాసననిర్మాణాధికారాన్ని సలహాసంఘాలకి ప్రసాదించవచ్చును.

దేశంలో అనాదినుండి పరస్పర విద్వేషభావమే తాండవమాడడం నిజంగా మహాశాపం. దానితో దేశం అధోగతిపాలైంది. యిహనైనా దీన్ని నిర్మూలించడానికి దీక్ష వహించాలి. దేశంలో వొహేపతాకం, వొహే రాజ్యాంగం, వొహే ప్రెసిడెంటు యేర్పరచేందుకు జీవితాలని ధారాదత్తం చేయాలి. దేశంలో అసమైక్యత యేనాడుకూడా లేకుండెనని ప్రపంచానికి తెలియజేయాలి.

జోనల్ సంఘాలు

ప్రధానామాత్యుడు జోనల్ కౌన్సిల్స్ నిర్మాణాన్ని సూచించాడు. రాజకీయ వర్గాలు స్వాగత పరచాయి. రాజ్యాంగ రూపానగానీ, శాసననిర్మాణ విధానంగాగానీ యేమాత్రం అధికారం వుండని యీ సంస్థలు, వీని నిర్ణయాలు నపుంసకలింగాలు. వీనివల్ల ఆశించేసమైక్యత అణుమాత్రమైనా అలవడకపోవు. పోనీ ప్రాంతంవారు అంతా కూడి విధానాలనీ, అభివృద్ధివిషయాలనీ, పరస్పర లాభదాయక సమన్వయాలనీ చర్చించి నిర్ణయానికి వచ్చినంత మాత్రాన యేర్పడినపేచీ విడిపోజాలదు. ఢిల్లీయీవిషయాలు అన్నీ యిదివరకే డెవలెప్‌మెంట్ కౌన్సిల్లోనూ, ప్లానింగ్‌కమీషన్ ద్వారానూ చర్చింపబడుతూనే వున్నాయి. ఇంతేగాదు యీ రాజధాని నగరములో అనేక సభలు, సమావేశాలు, వివిధ రాజ్యాల వివిధ శాఖల మంత్రుల సమావేశాలు, గవర్నరుల సభలు, ముఖ్యమంత్రుల సమావేశాలు, సెక్రటరీలు, ఛీఫ్ సెక్రటరీల కూటికలు, అవో యివో తరుచుగా జరుగుతూనే వుంటాయి. ఇలాంటి సభలు, సమావేశాలు జరుగనిరోజే లేదనవచ్చును. ఇన్ని సభల సభలు, యిన్ని మంత్రుల సమావేశాలు, యిన్ని అధికారుల కూడికలును అని దినం విధి విరామం లేకుండా జరుగుతున్నా సభల పేర, సమావేశాల పేర, లక్షలాది ప్రజల కష్టార్జితం స్వాహాయోగ పరుస్తున్నా దేశంలో సమైక్యతమాత్రం కుచ్చుకైనా కలుగుతున్నట్టు లేదు. ఇలా జరిగేపుంటే ఎస్- ఆర్- సి- పైయింతే వాద వివాదం; అసహనత, అమానుషత్వం, వైరుధ్యం కదాపి సంభవించకుండెడిది. పరిస్థితులు యీవిధంగా పరిణమిస్తూన్నప్పుడు దేశంలో యేర్పడబోయేది జనరల్ కౌన్సిల్‌వల్లనానీ లేక జనరల్ కౌన్సిల్స్‌లవల్ల దేశానికి అభివృద్ధిజెందే మహాఅవకాశం లభిస్తూందని ఆశించడం అవివేకంగాక మరేమయ్యేనని యిం అన్నీ కేవలం డిబేటింగ్ సొసయిటీలుల్లె వుంటాయి. అందువల్ల వీటివల్ల మేలు సమకూరడం, పేచీలు విడదీయబడడం అనంభవం. మరి కొందరికి ఉద్యోగాల క

11 వ సంయుక్త వారం



డైరెక్షన్: T. R. సుందరం, B.A. B.Sc. (Leeds)
తారాగణం P. భానుమతి, M. G. రామచంద్రన్, వగైరా.
5 వ వారము.
ప్యారమౌంట్ సాగర్ మార్కండేయ
సికింద్రాబాద్. హయిద్రాబాద్. వరంగల్.
ఆటల సమయములు: 6-15 మరియు 9-30 గం॥
Cima) పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
తారా ఫిలిమ్స్ వారి
"షికార్"
తారలు; నిమ్మి, శేఖర్, మోతిసాగర్, బి పిన్ గుప్త, స్మృతిబిశ్వాస్, జానివాల్కర్.
దర్శకత్వము: రవీంద్రదేవ్. సంగీతము: భులోసిరాణి.
ఒకే పర్యాయము:
దీపక్ మహల్ & క్రిష్ణా టాకీస్
నారాయణగూడ. గుల్జార్ హౌజ్.
నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-30 గం॥
సిల్వర్ స్క్రీన్ రిలీజ్.
Screen.

4 వ సంయుక్త వారము
శరత్‌చంద్ర రచించిన ప్రఖ్యాత నవల నుండి
బిమల్‌రాయ్ సమర్పించు
దేవదాస్'

తారలు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, మోతీలాల్, సుచిత్రసేన్, చేలీనాజ్.
నేడు 6-30, 9-30 గంటలకు.
రాయల్ & లిబర్టి
హైద్రాబాద్. హైద్రాబాద్.
సెంట్రిక్, కాల్పా. చిత్రలేఖ, బీదర్.
Screen సినీకార్పొరేషన్ రిలీజ్.

8 వ సంయుక్త వారము
ఎ.వి.ఎం. వారి
"నాగుల చవితి"
(తెలుగు)
తారలు: యస్. జానకి, యస్ జమున, రఘురామయ్య.
కమల్ మినర్వా లక్ష్మి
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
Trupix.) కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి
మహత్తర సంగీత మరియు నృత్యములతో నిండిన చిత్రము.
ఫిలిమ్‌స్థాన్ వారి "హార్"
తా: నూతన్, ప్రదీప్‌కుమార్, లలితాపవార్, ముబారక్, ఎస్. ఎల్. పూరి, ఉల్హాస్.
సంగీతము: అనిల్ బిశ్వాస్. దర్శకత్వము: హామీద్ భట్.
అశోక్ హైద్రాబాద్. & మనోహర్ సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: మరియు 6-30 9-30 గంటలకు.
(Trupix) ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్ విడుదల.

రష్యాలో యాత్రా సౌకర్యాలు

సోవియట్ దేశంలో జరిగే మొత్తం ప్రయాణాలలో దాదాపు నూటికి 90 వంతులు రైలు బళ్ళమీదే జరుగుతాయి. రోజుకు సగటున సుమారు 50,00,000 మంది రైలు బళ్ళమీద ప్రయాణం చేస్తారు.

సోవియట్ దేశం బహు విశాలమైన దేశం: దాని పశ్చిమ సరిహద్దులనుండి తూర్పు సరిహద్దులకు 7,500 మైళ్ళ దూరం; ఉత్తర సరిహద్దులనుండి దక్షిణ సరిహద్దులకు 3125 మైళ్ళదూరం. ఒక్కొక్కప్పుడు ప్రయాణీకులు మూడు రోజులూ, అయిదురోజులూ, పదిరోజులుకూడా రైలు బండిలో గడపవలసి వస్తుంది. కాబట్టి స్యాసింజరుబళ్ళ రాకపోకలను సక్రమంగా నిర్వహించడం, రైలు బళ్ళలోనూ, స్టేషన్లలోనూ మంచి సౌకర్యాలను ఏర్పాటుచెయ్యడం అత్యంతముఖ్యం.

ప్రయాణీకుడు బయలుదేరడానికి చాలారోజుల ముందే అతనికి సౌకర్యాలు లభ్యమవుతాయి. అతడు టికెట్టు సులువుగా కొనుక్కునేందుకై దానిని దేశంలోని దాదాపు అన్ని పెద్దస్టేషన్లలోనూ ముందుగానే అమ్ముతారు; కావాలంటే టికెట్టు యింటికిగాని పనిచేసే చోటికిగాని తెచ్చియిస్తారు. ప్రయాణీకుడు చెయ్యవలసిందల్లా, బయలు దేరేవేళ, రైలు బండి, గమ్యస్థానం- యీవివరాలను స్టేషనులోని టికెట్లమ్మే ఆఫీసుకు టెలిఫోన్‌లోగాని, పోస్టు కార్డు వ్రాయడం ద్వారాగాని తెలియజేస్తేచాలు; ఒక ప్రత్యేక ఉద్యోగి బయలుదేరడానికి చాలారోజులు ముందే టికెట్టుయిచ్చివెళ్ళతాడు. అటువంటి ఆర్డర్లు, ఆఫీసులనుండీ, పాఠశాలలనుండీ, కర్మాగారాల నుండీ యీ మొదలైన సంస్థలనుండి కూడాపుచ్చుకోబడతాయి.

ప్రయాణీకుడు తనతో పాటు టికెట్టు వక్కంటికి 77 పౌండ్ల బరువుగల సామాన్లుతీసుకువెళ్ళవచ్చును. తక్కిన సామాను చేరే పంపాలి, సాధారణంగా అది అదే బండిలో వస్తుంది. ఈసామాను వేళకుముందుగానే స్టేషనుకు తీసుకురావచ్చును.

అంతా లోహంతో తయారుచేసిన బోగీలలో ప్రయాణీకులు ప్రయాణం చేస్తారు. ఇవి అందంగా, గాలి రావడానికి మంచిఏర్పాట్లతో సౌకర్యవంతంగా వుంటాయి, ఎల్లవేళలలోనూ తగినంత ఉష్ణోగ్రతకు ఏర్పాట్లువుంటాయి. బోగీలకు లోకప్పులమీద దీపాలు రాత్రిళ్ళు వెలిగించుకోడానికి దీపాలు. టేబిల్ దీపాలు కూడా వుంటాయి. మొత్తటి పరుపులుగల బోగీలలో బెడ్ లేంపులు కూడావుంటాయి. యీదీపంవల్ల ప్రయాణీకుడు యితర ప్రయాణీకులకు యిబ్బంది కలిగించకుండా రాత్రిళ్ళు పడుకుని చదువుకోవచ్చును.

ప్రయాణీకులకు శుభ్రమైనపక్కబట్టలు తువ్వాళ్ళు కూడా సప్లయి చేయబడతాయి.

దూరప్రాంతాలకు వెళ్ళే రైలు బళ్లలోనూ, స్థానిక రైలుబండ్లలోనూ రేడియో ప్రసారక కేంద్రంలోచాల గ్రామఫోను రికార్డులుంటాయి. తరచు సంగీతకచేరీలుకూడా ఏర్పాటు చెయ్యబడతాయి. రైలు బండిలోని రేడియో కేంద్రం ప్రసారంచేసే వార్తలనూ యితర కార్యక్రమాలనూ ప్రయాణీకుడు వినవచ్చును.

రైలుబండిలో రేడియో మాత్రమే కాక, యితర సాంస్కృతిక సౌకర్యాలుకూడా వుంటాయి. కండక్టర్ల వద్ద చదరంగం చెకర్స్ సెట్లు డామినోస్ చిన్న గ్రంథాలయాలు వుంటాయి. వాటిని ప్రయాణీకులు ఉచితంగా ఉపయోగించుకోవచ్చును.

పెద్దస్టేషన్లలో పత్రికలు పుస్తకాలు అమ్ముతారు. పోస్టల్ గుమాస్తాలు రైలుబళ్ళలోకివచ్చి టెలిగ్రాములు పుచ్చుకుంటారు. కార్డులు, కవర్లు, తపాలాబిళ్ళలు అమ్ముతారు.

ప్రయాణీకుల ఆరోగ్యంపట్లగొప్ప శ్రద్ధ తీసుకోబడుతుంది. రైలుబళ్ళలో ప్రథమ చికిత్సకు సామగ్రిఅంతా వుంటుంది. ఎవరైనా తీవ్రంగాజబ్బుపడితే హెడ్‌కండక్టరు, డా॥ కోసం దగ్గరలోవున్న స్టేషనుకు తంతి పంపుతాడు. పెద్ద స్టేషన్లలో వైద్యకేంద్రాలుంటాయి. అక్కడి డాక్టర్లుప్రయాణీకులకు వైద్యసహాయం చేస్తారు.

బాల ప్రయాణీకులపట్ల ప్రత్యేక శ్రద్ధవహింపబడుతుంది. వారికోసమై ప్రత్యేక సామగ్రితోకూడిన బాలల బోగీలుంటాయి. వాటిలో నిపుణులూ అనుభవజ్ఞులు అయిన స్త్రీలు కండక్టర్లుగా పనిచేస్తారు. వారు పిల్లలుగల తల్లి తండ్రులకు అవసరమైన పరిస్థితులను కల్పించడమే కాక అవసరమైతే యువతియైనతల్లికిమంచినలహాకూడా యివ్వగలరు. బిడ్డకుఆహారంతయారుచెయ్యడంలో వారు సాయపడతారు.

ప్రయాణీకులకు భోజన సదుపాయాలు మొత్తంసౌకర్యాలలోఒకటి. ప్రయాణీకులకు రోజుకు అనేకసార్లు వేడివేడి టీ తెచ్చి పెడతారు కండక్టర్లు. దాదాపు దూరప్రాంతాలకు వెళ్ళే రైలుబళ్లన్నిట్లోనూ రెస్టురెంట్ కార్లు (భోజనశాలలు) వుంటాయి. అక్కడ ప్రయాణీకులు న్యాయమైన ధరలు చెల్లించి ఉదయం పూట మధ్యాహ్నం రాత్రి భోజనాలు చెయ్యవచ్చును. బండిఎక్కువసేపు నిలబడే పెద్ద స్టేషన్లలో బండి వచ్చేవేళకి టేబిళ్ళపైని పేడివేడి భోజనం వడ్డించి వుంచుతారు. ప్రయాణీకులు కాలం వ్యర్థం చెయ్యకుండా అక్కడ భోంచేసి రావచ్చును.

ప్రయాణీకుడు తన గమ్యస్థానం చేరుకోగానే సామాన్లతో పాటు బండిదిగి స్వెర్ద్లు లో వస్కా వోరోనెజ్ మొదలైన పెద్ద స్టేషన్లలో తన సామాన్లను బండి వద్దనే స్టేషన్ ఏజెంట్‌కు అప్పజెప్పి రావచ్చును, లగేజీ శాఖకు వెళ్ళనవసరంలేదు.

కొన్ని ప్రాంతాలకు సరాసరి ఒకే బండిమీద వెళ్ళడానికి వీలుండదు. కాబట్టి పెద్దజంక్షన్లలో బండి మారవలసి వుంటుంది. ప్రయాణీకులకు ప్రయాణ సౌకర్యాలు కలిగించడానికీ, కాలంవృథా కాకుండానక్రమముగా బళ్ళు మారడానికీ వీలుగా టికెట్లు అమ్మే ఆఫీసు ఏజెంట్లు బండివద్దకే వెళ్ళి, వారికి ఏర్పాట్లు చేస్తారు.

ఎవరైనా దారిలో, బండిమారే స్టేషనులోదిగి, అక్కడి పనిచూసుకోడానికి ఒకటి రెండురోజు లాగవలసి రావచ్చును. పెద్ద స్టేషన్లలో సాధారణంగా చిన్న హోటల్స్ వుంటాయి. "ప్రయాణీకుల దీర్ఘశాల విశ్రాంతి గదులు" అంటారు వాటిని అవి పరిశుభ్రంగా, సౌకర్య వంతముగా, విశాలంగా వుంటాయి. వాటిలో సామాన్లు చూడడానికీ శాఖలుంటాయి, స్నానాలగదులు, గంధాలయాలు, రకరకాలు ఆటలు వుంటాయి. ప్రయాణీకునకు ఏనమయంలోనైనా టీ కావాలంటే వస్తుంది. చాలా స్టేషన్లలో మరమ్మత్తు పూపులుకూడా వుంటాయి, అక్కడ బట్టలు ఇస్త్రీచేయించుకోవచ్చు, మరకలైనా, చిరుగులైనా బాగుచేయించుకోవచ్చు.

బళ్ళు మారేచోట తల్లితండ్రులకూ, పిల్లలకూ వసతులుకూడా వుంటాయి. వాటిని "మాతా శిశు గదులు" అంటారు. వాటిలో వైద్యకేంద్రం, స్నానాల గదులు, వివిధ వయస్సుల పిల్లలకు అనేక పడకగదులు, గర్భిణీ స్త్రీలకు గదులు, భోజనాల గదులు వుంటాయి. చిన్నపిల్లలకు ఆటల గదులంటే మహా యిష్టం. అక్కడ రకరకాల ఆట వస్తువులు, జలచర ప్రదర్శనశాలలు, బొమ్మల పుస్తకాలు వుంటాయి పిల్లలకు స్నానం చేయించడానికీ, బళ్ళు కడగడానికీ, బట్టలారవెయ్యడానికీకూడా ఒకగది వుంటుంది. తల్లులు తమ బిడ్డలకై భోజనానికి ఆర్డరిస్తే హోటలునుండి వస్తుంది తల్లి తనపనులు చూసుకోడానికి ఎక్కడికైనా వెళ్ళవలసివుంటే తన బిడ్డను నర్సులకూ, ఉపాధ్యాయులకు అప్పజెప్పి నిర్భయంగా వెళ్ళవచ్చును. వారు తనబిడ్డకు సకాలములో భోజనంపెట్టి, నిద్రపుచ్చుతారు. బయలుదేరే వేళకి, తల్లి పిల్లలతోపాటు నర్సుకూడా బండి వరకూవెళ్ళి, వాళ్ళని బండిఎక్కించి వస్తుంది.

తిరుకొచ్చిన్‌లో మంత్రివర్గ నిర్మాణం

శాసనసభ బేషరతు మద్దతుతో పట్టంతాను పిళ్ళై సంసిద్ధత

త్రివేంద్రం, మార్చి 17

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ పట్టంతాను పిళ్ళై నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం తీర్మానం తిరుకొచ్చిన్‌లో పి. ఎస్. పి. అనలు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడాన్ని నిషేధించినట్లు కాదని తెలియబరిచాడు. పి ఎస్. పి. జాతీయ కార్యవర్గం పిపార్టీతోను కలిసి పి. ఎస్. పి. మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేయడానికి సుముఖంగాలేదు. కాని పరిస్థితులు అనుకూలిస్తే తిరుకొచ్చిన్‌లో పి. ఎస్. పి. తన మంత్రి వర్గాన్ని ఏర్పరచవచ్చునని పట్టంతాను పిళ్ళై అన్నారు

పట్టంతాను పిళ్ళై జాతీయ కార్యవర్గం సమావేశానికి హాజరై తిరిగివచ్చి తాను ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తున్నానన్నారు.

తిరుకొచ్చిన్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం విషయంలో తన అభిప్రాయాలను శ్రీ పిళ్ళై నేడు రాజప్రముఖుని కలిసి వివరిస్తారు.

తిరుకొచ్చిన్ శాసనసభ బేషరతుగా మద్దతు నిచ్చేట్లయితే శ్రీ పట్టంతాను పిళ్ళై మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

పింజర బాఖాల్‌లో దొంగకర్పె

ఒక ఆడమనిషితో కలిపి 5 గురు అరెస్టు

ఇందోర్, మార్చి 18

ఒక ఇంటిలో 5 గురు మగవారిని ఒక ఆడదానిని దొంగనాణెములు చేయుచుండుటచే పట్టణ పోలీసులు గమునిండి అరెస్టు చేశారు.

గత వారము పింజరబాఖాల్‌లో నున్న ఇంటిని పోలీసులుసోదాచేయగా 69,5 రూపాయల నోట్లు 140 రూపాయలు విలువగల నాణెములు దొరికినవి. వివిధ ప్రదర్శనల ద్వారా రాష్ట్రములోవివిధప్రదేశములకొంత డంబు ఈ దొంగ నాణెములనుకొట్లను తయారుచేయుచున్నారని పోలీసు వారనుకొను చున్నారు.

(యు- పి- ఐ)

ఐ. ఎ. ఎస్., ఐ. ఎఫ్. ఎస్., ఐ. పి. ఎస్. పరీక్షలు

హైద్రాబాద్, మార్చి 18

అలహాబాద్, బొంబాయి, కలకత్తా, కటక్, ఢిల్లీ, మద్రాస్, నాగపూర్, పాట్నా, సిమ్లా, షిల్లాంగ్, లండన్‌లలో సెప్టెంబర్ 19వ తేదీన ఐ-ఎ-ఎస్, ఐ-ఎఫ్-ఎస్, ఐ-పి-ఎస్ పరీక్షలకు అభ్యర్థుల ఎన్నుకొనేందుకు సెలక్షన్ పరీక్షలు జరుగుతవి. ఈ పరీక్షలకు వెళ్లదలచిన వారు ఏప్రిల్ 14వ తేదీలోగా కొత్తఢిల్లీలోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయంనుండి గ్రహించవచ్చును.

సహకార డిప్లొమాలు

ఏప్రిల్‌లో శిక్షణతరగతుల ప్రారంభం

హైద్రాబాద్ మార్చి 18

ప్రభుత్వ సహకారశాఖ మరియు సహకార సంస్థల వ్యక్తులకు శిక్షణ ఇచ్చుటకైసహకార శిక్షణకళాశాల రెండవ తరగతులు ప్రారంభమవగలవు ప్రవేశము అభ్యర్థులుకూడా ఈ తరగతులలో కూర్చొనవచ్చును. ఇవి 1956 ఏప్రిల్ 21 వ తేదీనుండి ప్రారంభం కాగలవు. కోఆపరేటివ్ డిప్లొమా పరీక్షకు అభ్యర్థులకు ఇందు శిక్షణ ఇవ్వబడుతుంది.

శిక్షణ కాలము ఆరు నెలలు, నాలుగు నెలలు థియరీ రెండునెలలు ప్రాక్టికల్స్ ఉంటవి. శిక్షణ అంతంలో పరీక్ష జరుపబడి ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు సహకార డిప్లొమాలు ఇవ్వబడుతవి.

కొత్తరకం చెరకు

హైద్రాబాద్, మార్చి 18

చెరకులో క్రొత్తరకం సి. 467 హైద్రాబాదు రాష్ట్రంలో సేద్యం చేయుటకై పంచబడుతున్నది. ఈ రకం సి. 419 కన్నా మంచిదని చెప్పబడుతున్నది.

వ్యవసాయ శాస్త్ర నిపుణులు ఈ రకాన్ని కనుగొనుటకు ఒక దశాబ్దంనుండి కృషిచేశారు.

ఆర్. శ్రీనివాసన్

హైద్రాబాదు, మార్చి 18

సుల్తాన్ బజారులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షిక సమావేశానికి విద్యాశాఖ డిప్యూటి కార్యదర్శి ఆర్- శ్రీనివాసన్ అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు ఆరోగ్య విషయకంగాకూడ ఎక్కువశ్రద్ధ తీసుకోవాలని కోరారు- విద్యార్థులు శారీరకంగా విద్యా విషయకంగా పెరగాలని ఈ రెండిటిలో ఏదో ఒక్కటి మాత్రమే చాలదని మనదేశం వేదాంతులను తెలివికలవారినికాక బలమైనవారినిగూడా సృష్టించాలని అన్నారు-

బుల్గానిన్ కృష్ణేవ్‌లు

ఏప్రిల్ 18 న బ్రిటన్‌కు రాక

మాస్కో, మార్చి 18

మంత్రివర్గాధ్యక్షుడు ఎన్. ఎ బుల్గానిన్, సోవియట్ దేశ సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గం సభ్యుడు ఎన్. ఎస్ కృష్చేవ్‌లు, యీ వసంత కాలంలో బ్రిటన్‌కు రావలసిందని గ్రేట్ బ్రిటన్ ప్రధాన మంత్రి సర్ ఎంథోనీ ఈడన్ పంపిన ఆహ్వానాన్ని స్వీకరించారు.

ఎన్.ఎ బుల్గానిన్, ఎన్-ఎస్-కృష్చేవ్‌లు ఏప్రిల్ 18 న గ్రేట్ బ్రిటన్‌కు చేరుకోడానికీ, అక్కడ పదిరోజులుండడానికీ అంగీకారం కుదిరింది-

నరములలో పటుత్వము తగ్గినప్పుడు
శరీర దారుఢ్యమంతా తగ్గినట్లే.
* దురదృష్టము. * అమిత కష్టము.
* వ్యాకులత. * దీర్ఘమైన అజీర్ణము.
మీ నరముల దుర్బలత్వముకు కారణములు.
* మటుపు. * భ్రాంతులు.
* ము వర్చస్సు * ఆత్మహత్య తలంపు.
* మతిభ్రమము.
ఇది దీని యొక్క ఘోరమైన పర్యవసానము.
నరముల దుర్బలత్వము నుండి వెంటనే విముక్తి చెందుడు.
ప్రపంచ ఖ్యాతి చెందిన
నవరత్న కల్పవాడండి.
రవలు, రత్నములు, ముత్యములు, పగడ, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి, వగైరా, తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినది.
కనిపెట్టినవారు

కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి.
వివరముల కొరకు సంప్రదించండి:-
The MANAGER,
Navaratna KalpaPharmacy
JullundhurCity (India)
Grams: uavaratna.

2 వ మహత్తర వారం
శ్రీ శంకరాచార్యులవారు కామశాస్త్రములో స్త్రీని ఓడించిన గాథ.
సెలెస్టియల్ వారి
జగద్గురు
శంకరాచార్య
జెమ్‌జుమ్ మహల్ హబీబ్
హైద్రాబాద్. నాందేడ్.
Trupix ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి 4 వ సంయుక్తవారం నేటిరాత్రి
శ్రీ రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి
"నాగపంచమి" తెలుగు
తారలు: అంజలి, ఎస్. వరలక్ష్మి, వినాగయ్య, కన్నాంబ
చిత్రా రహత్ మహల్
సికింద్రాబాద్. ముషీరాబాద్.
శ్రీరాజరాజేశ్వరి వరంగల్.
నేడు 2 ఆటలు:, 6-0 మరియు 9-30 గం॥
Trupix) ఫ్రమియా రిలీజ్

నేటి రాత్రి 8 వ సంయుక్తవారము. నేటి రాత్రి

రోజుకు రోజుకు ప్రఖ్యాతి గాంచుచున్నది.
సినీమా ప్రేక్షకులు చూచుటకు ఎక్కువగా ఉన్నారు.
బి. ఆర్. ఫిలిమ్స్ వారి
'ఏక్ - హి- రస్తా'
తారాగణం: అశోక్ కుమార్, మీనాకుమారి, జీవన్.
దిల్‌షాద్ హైద్రాబాద్.
అజంతా సికింద్రాబాదు.
Cima. ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

ముక్కోటి తెలుగు ప్రజలకు-
పూర్ణా పిక్చర్స్ వారు సమర్పించు మరియొక మహోజ్వల కానుక.
ఈ నెల 22 న విడుదల.

ప్రతిభా ప్రొడక్షన్స్ వారి
ఏదినిజం?
(తెలుగు)
దర్శకత్వం: బాలచందర్.
తారాగణం: జానకి, గుమ్మడి, నాగభూషణం, రమణారెడ్డి, జోగారావు, వంగర.
23-3-56 నుండి.
ప్యారమౌంట్ సికింద్రాబాద్. సాగర్ హైద్రాబాద్. చౌదరి వరంగల్.

పాడేయ్యువ్యాపారరంగు

గుబ్బా బుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంట్
టెలిఫోన్ నెం॥ 4941
(కల్దారు పేట్లు)
హైదరాబాద్ 17-3-56

120 శేర్ల పల్లా ఒకంటికి

దొడ్డుబియ్యం కొ॥	48-0-0	51-0-0
సాంబుల్లు కొ॥	51-0-0	53-0-0
సాంబుల్లు పా॥	54-0-0	56-0-0
సాంబుల్లు పా॥	68-0-0	70 0-0
నూకలు	39-0-0	42-0-0
దరంగల్ సాంబుల్లు	70 0-0	73-0-0
కందులు పెద్దవి	44-0-0	47-6-0
కందులుచిన్నవి	39-14-0	41-9-0
మినుములు	58-0-0	60-0-0
లంకలు		35-8-0
నెల్లం	29-0-0	33-8-0
తెల్లకొన్నలు	34-0-0	42-0-0
మిరపకాయలు	230-0-0	275-0-0
పసుపు	100-0-0	113-0-0
ఉల్లిగడ్డ	10-0-0	14-0-0
సింతపండు కొ॥	40-0-0	46-0-0
నువులు	43-0-0	44-0 0
తెల్లనువ్వులు	75-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥ (నం॥ 1 కి)		58-0-0
లోధస్ శక్కరి (నం॥ 1 కి)		90-7-0
ఆముదాలు		51-0-0
పెద్దకందిపప్పు	56-0-0	58-0-0
చిన్నకందిపప్పు	49-0-0	51-0-0
శనగపప్పు	43-8-0	47-8-0
పెసరపప్పు	58 0-0	60-0-0
మినుపపప్పు	78-0-0	80-0 0
లంకపిండి		48-0-0
ధనియాలు	73-0-0	80-0-0
అనుములు	29-0-0	
శోడ	50-0-0	52-8-0

12 శేర్ల మణుము

అల్లం	6-0-0	7-0-0
యెల్లిగడ్డ	3-0-0	4-8-0
పల్కూనూలు		17-0-0
ఆలుగడ్డ		12-12-0

40 శేర్ల మణుము

నెయ్యి	100-0-0	110-0-0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

నముద్రాల రామయ్య గారి
దండ్రయ్య దుకాణం
సికింద్రాబాద్ బజార్.
టెలిఫోన్ నెం. 4890
హైదరాబాద్, మార్చి 17

బంగారం	103-0-0	
అరోకటీస్	103-3-0	
నవరత్నం	63-8-0	
వెండి 100 తులా	180-0-0	
బిల్లర్ తు 12	1-13-0	

మైకెల్ స్టీవెన్స్

హైదరాబాద్, మార్చి 18
బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ యొక్క మైకెల్ స్టీవెన్స్ ప్రస్తుతం భారత దేశంలో అనువారాలు పర్యటించుటకై వచ్చినారు. వీరు ఇక్కడ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్ మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వర్ల్డు అఫేర్స్ సభ్యులతో 16వ తేదీ రాత్రి మాట్లాడినారు.

ఈ పంపు యొక్క సమాన సరికొత్తది మరియు చాల మంచిది. గనుక దీనిని వాడుట చాల సులభము మరియు పొదుపు. దీని బాల్ బేరింగ్స్ ప్రత్యేకించే ఒక 'వాటర్ సీలు'తో కాపాడబడుచున్నది. అందువల్ల వైపు కనెక్షన్ తగలకుండా తెరుచుటకు అవకాశముగలదు. ఇవి ఈ పంపు యొక్క ముఖ్యాంశములు.

వివరములకొరకు సంప్రదించండి.

క్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
క్లోస్కర్‌వాడి, సౌత్ సతారా.

6 వ సంయుక్త వారము.
గోకుల్ వారి
'కనకతార'

తారలు: వరలక్ష్మి, రంగారావు, గుమ్మడి, అమర్‌నాథ్, కుటుంబరావు.

రాజేశ్వర్ రీగల్ చౌదరి
సికింద్రాబాద్. హైదరాబాద్. వరంగల్.
ఆటల సమయములు: 6-0, 9-30 గం॥
Cima. కమ్రియా పిడుదల.

ప్రత్యేక మ్యాటినీ ఆటలు
మార్చి 19 సోమవారము నుండి 22 గురువారము వరకు
ప్రతిరోజు సా॥ 2-30 గం॥
"దశావతార్"
మనోహర్ టాకీస్ సికింద్రాబాద్.
(Trupia)

dited printed Published by N. NarothamReddy
Aat the Golkonda publications Ltd Hyderabad-Da

కథానికః

"కన్నీటి చుక్కలు"

శ్రీ పబ్బరాజు గోపాలరావు

గోపాలం కథవ్రాయాలని కలం కాగిత తీసుకొని కూర్చున్న మరుక్షణ లోనే, అంతర్జాతీయం వంటి ఇంటి పనులలో పరిభ్రమిస్తున్న శ్రీమతి పనులకు స్వస్తి చెప్పి గోపాలంను సమీపించి, ఎండుకొబ్బెరకాయలు చెప్పండి బువ్వకొచ్చేవారా? బట్టకొచ్చేవారా? పలుపై మా పాపుల ఉద్యోగంతో అస్తమానూ సతమతమవుతూనే తీరికదొరకని ఈకొద్దిరాత్రి సమయాన్ని విశ్రాంతి కొరకు వినియోగించుకు కనులువ్రాయుమంటూ పెట్టుకొని అర్ధరాత్రులదాకా నిద్రకాచి కరీదాన్ని మరుసటిరోజు సమయము పాలు చేస్తున్నారు. అందులో సంవత్సరంనుండి ఆరోగ్యంకూడా బాగు లేనాయి సంతయిన మందులువాడటాని కా? దరిద్రమేసరిపోయి. యిటువంటి పరిస్థితులలో ఎందుకొచ్చిన శ్రమ చెప్పండి. పైగా కనలపేరిట ప్రతినెలా ఓరెడు రూపాయల అనవసపు ఖర్చు అనెడుమూపాయలు చంటి దాని పాలడబ్బాకైనా సరిపోవని. అస్తమానూ రెక్కలు పొక్కలు పనియున్నా వచ్చేనే నలుకైపాపాయలు అందులో నూడవభాగం హరిస్తున్న డాక్టర్లకు పోను అనవభాగం హరిస్తున్న యింటిపనిమాటలకుపోను మిగిలినశాలిలో యిద్దరు పిల్లలతోసహా నలుగురం బ్రతకాలాయె (అన్నట్లు మరచిపోయా) పనిచేసనతెదిన కట్టవలసిన పిల్లాడిస్కూలుఫీజు పెనికి కట్టనికారణంగా స్కూలునుండి పెర్పి నోట్లారట అనుమాన భావయంతో కన్నీళ్ళపర్యంతంయి యింటికితిరిగొచ్చాడు బాబు రేపువారాలైనాదబ్బులుయివ్వకపోతే మేమువూరం ఎక్కడన్నించి తెచ్చిపోస్తామేమిటి అంటూ వెళ్ళిపోయాడు. పాలఅబ్బి ఉదయం నుంచి నాలుగుసార్లకు తిక్కచేసి కావడం డా యింటిచుట్టూ ప్రదక్షిణాంచేసి వెళ్ళాడు మంగిలి- పాలుకుపాపాయలైనా? యిచ్చినపాపాన పోలాయి. మేమూహాట్టుకోసమేగా మీమూరికిగుడ్డల ఉతికతున్నాది అంటూ ఉతికితెల్చు బట్టలు తిరిగి తీసికెళ్ళింది చాకలమ్మ- వాడుకూడటమే తడవుగా నరాలను పైకం కొయిక్కాతిపే భయంకరమైన చలి, పసిపిల్లలకు వంటిపండాగుడ్డలు లేక చలికి అల్లల్లాడుతూ ఏడ్చేవాడు ఎడ్చేటట్టుగానే తెల్లారుతున్నది. అయినా దరిద్రదేవతి తమసంహారంమీద ఘోర నృత్యంచేస్తున్న కళంతా ఏడుపు పెడుతూ చెప్పుకోనాగింది శ్రీమతి.

గోపాలం నిశ్చేష్టపోయి భిన్నదైవ సంహారపు చరిత్రలంతా వింటున్న మరుక్షణంలోనే లక్ష్మీలో తనకాపురం చాలీచాలనిదీపం సాగరంలా పరిణమించిన సంహారం. అస్తమానమూ ముప్పయిసంవత్సరాలుగా కష్టించినా అంగుళంమేరమాత్రం జీవితక్రమమన, గోపాలం దృష్టిపథంలో ఒక్కొక్కటే సినిమా రీల్లుగా బరబరా తిరుగనాగినై మనస్సు శాంతికాకుగాఉంది ఎటూ పాలుపోక బలాకు బయలుదేరాడు నడివీధిలో కొచ్చేటప్పటికి రచయిత మిత్రుడు అయిన రామారావు కనుపించి సుప్రసిద్ధ కథారచయిత మరణ వార్తను అందజేస్తూ చనిపోయిన రచయితను గురించిచెప్పటం మొదలెట్టాడు. కలం చేతబట్టిన కొద్దికాలంలోనే కథాసాహిత్యాన్ని ఉద్యోగ లాగించాడు, అవిరళంగా అసంఖ్యాకంగా రచనలు చేశాడు. ప్రముఖ పత్రికల ప్రముఖ రచయితల మెప్పును సంపాదించాడు. దరిద్రదేవత మెప్పుమాత్రం పొందలేక పోయాడు కలం పట్టకముందు నుంచే క్రాంతిమార్గమైనదారిద్ర్యాన్ని అనుభవిస్తూ కుటుంబ భారానికి కుంగిపోతూ నిత్యకూలీగా పనిచేస్తూ వచ్చేకొద్దిసంపాదనలో కుటుంబపోషణ జరుగక ఒకపూటతింటే మరొకపూట పస్తులుంటూ కొద్దిలోజులు గడిచేసరికు దారిద్ర్యకజీవితానికిఅహర్నిశలు చెలరేగిన సంఘర్షణలూలంగా కరుదాయాన్ని కోలుపోయాడు ఎన్నివిధాల ప్రయత్నించినా ప్రతి అవకాశాన దరిద్రదేవత ప్రళయనృత్య భంగిమలు ప్రదర్శించింది. సంసార సాగరంలా మారింది. అక్కడికీ ధీరుడుకాక తన కుటుంబంలో ఏపక్షమూ ఆకలిదేరకు ఆహారాలకూడదనే పట్టుదలతో అనేకవిధాల ప్రయత్నించాడు- కాని ఫలితం లేకపోయింది. ప్రతినిమిషం జీవితానికి దారిద్ర్యానికి చెలరేగినసంఘర్షణఅనంతరంగా నాగిండ. యాత్ర మార్చి దరిద్రదేవత నృత్యశ్మశానంలో ప్రత్యక్షమయ్యాడు. కథాసాహిత్యంలో ఉన్నలాంటి రచయితను కాట్టవేట్టు కొంటిఅంటూ కెంపుకన్నీటిబిందువులను కార్చాడు రామారావు "ఏదిని మిషాల క్రితం. సంహారపురచరిత్రంతా ఏకరువు పెట్టిన శ్రీమతి గొంతుక యింకా గోపాలం చెవులో మారుమ్రోగుతూనే తాంది. దానికితోడు మిత్రుడు రామారావు వినిపించిన విషాదవార్త గోపాలం హృదయంలో స్థిరమైన మహాఘాతం స్పష్టించింది. తత్ఫలితంగా గోపాలం కనుదు డి రెండు కన్నీటిబిందువులు టపటపమని రాలినై.

.....

తొలగింపబడిన ఉపాధ్యాయులు

సమ్మె కారణముల వివరణ

హైదరాబాద్, మార్చి 13
తొలగింపబడిన ఉపాధ్యాయుల కేంద్ర అడ్‌హాక్ కమిటి కార్యదర్శి మరియు కన్వీనర్లు మహమద్ అబ్దుల్ బజార్, మిరాకలీంబేగ్, త్రియుతులు రాంసింగ్ మరియు పాండ్ అలీలు ఎందుకు ఆమరణ నిరాహారదీక్షకు పూనవలసి వచ్చినదో పత్రికా ప్రతినిధులకు వివరించారు.

ప్రాంతీయ భాషలగ ప్రావీణ్యము గలవను సర్టిఫికేట్‌నుసర్టిఫికెట్లను పొందిన కారణాన 3500 ఉపాధ్యాయులు తొలగింపబడినారని వీరిలో ఇంకా 470 మంది తిరిగి తీసుకొన బడలేదని వీరు తెలిపినారు- 1954 లో హైదరాబాద్ ప్రభుత్వం తొలగింపబడిన ఉపాధ్యాయుల ప్రాంతీయ భాషా పరీక్షలందు ఉత్తీర్ణులయ్యేవరకు గ్రేడ్ల ఆవగలవను షరుతుపై తీసుకొన్నది- 1955 లో ప్రభుత్వ విధానం మారుటతో ఉపాధ్యాయుల ఇబ్బందులు హెచ్చినవి

రిక్రూటు చేయబడిన ఉపాధ్యాయులంతా తిరిగి సర్వీసులోనికి తీసుకొనబడాలని అనంతరమైనవో వారు ప్రాంతీయ భాషా పరీక్షలలో ఉత్తీర్ణులయ్యేవరకు ఇంక్రిమెంట్లు ఆపవచ్చునని వారు కోరినారు-

జిల్లా ఉపాధ్యాయుల సంఘం

గుల్బర్గా, మార్చి 18
ఎస్. ఆర్. సి. రిపోర్టు; తదితర విషయము చర్చించుటకు జిల్లా ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గము మార్చి 11 వ తేదిన సమావేశమయినది.

ఈ కమిటీవారు, "ఉపాధ్యాయులకు రక్షణలు, హక్కులు ఈయమని వారి కొలపరిమితిని గురించి రాష్ట్ర విభజనకు ముందు చర్చించి తగు ఏర్పాట్లు చేయవలసినదని ప్రభుత్వమును కోరారు. ఈ కమిటీవారు ఉపాధ్యాయులను హెచ్చరిస్తూ వేసంగిలో నిర్మాణాత్మకమైన పనులను చేయుమని సలహానిచ్చారు.

తిరిగి ఈ సమావేశము 19-6 సెప్టెంబరులో జరుగును.

(ఎ-ఎక్-ఎస్-)

వేములవాడ దేవస్థానము

వేములవాడ, మార్చి 18
దేవస్థాన కార్యకలాపాలన్నీ దేవస్థాన కమిటీ పర్యవేక్షణ క్రింద జరుగుచున్నవి. గత సంవత్సరాంతం వచ్చిన ఆదాయపు మొత్తం రూ. 2,22001 యింత ఆదాయం యిదివరకెన్నడూ రాలేదు. యాత్రికుల సౌకర్యార్థం కమిటీవారలు కల్పించిన సౌకర్యాలు ప్రశంసనీయములు శాశ్వతమైన విద్యుచ్ఛక్తి నీటి వసతులు కల్పించిరి.

ఈ సంవత్సరం మహాశివరాత్రి నిమిత్తం పోలీసు డివైయస్-పి మరియు సిఆర్‌ఎల్ గారలు ప్రత్యేకంగా భగవద్భక్తులైపోలీసులు అల్లరులు లేకుండాచేసి తమవిధ్యుక్తధర్మాన్ని నిర్వహించారు.

అఖిల కర్ణాటక యువక సంఘ సమావేశము

బీదర్, మార్చి 18
కమలానగర్‌లో ఈమధ్యనజరుగు అఖిల కర్ణాటక యువక సంఘ సమావేశము దిగ్విజయముగా జరుగుటకు ఆహ్వాన కార్యవర్గమువారు తగు యేర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశమునకు కేంద్ర ప్రభుత్వ హోమ్ అఫేర్సుమంత్రి శ్రీ బి-ఎన్. దాతార్ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ ఎస్. నిజలింగప్ప (ఎం-పి) అధ్యక్షత వహిస్తారు. (ఎ-ఎక్-ఎస్-)

మేకవన్నె మెకము

రచన: వై. పాపారావ్

పెకానాకప్పుడు గొర్రె తోలు కప్పుకుని, కేవలం పచ్చిక మాత్రమే మేస్తానని, తన కోరలను గొర్రెలను రక్షించడానికి మాత్రమే ఉపయోగిస్తానని, ఒక తోడేలు వాగ్దానం చేసిన పురాతనపు కథ సురిందరి చాల మందికి తెలుసు. ఈ తోడేలులో వచ్చిన విచిత్రమైన "మార్పు"ను గొర్రెలునమ్మి, దానిని తమముందలో చేర్చుకున్నాయి. కొంతకాలము యాక, యీ గొర్రెల మందలో మిగిలినవి వాటి ఎముకలు మాత్రమే.

ఇది కట్టుకథ మాత్రమే అయినప్పటికీ చాల నీతిని బోధిస్తూంది; ఎందుకంటే యీ రోజులలోనూ దాపల పెత్తందార్లయిన తోడేళ్ళ పూర్వపు వలన దేశాల ప్రజల రక్షకులమని గొర్రెతోళ్ళు తరుచు కప్పుకుంటున్నారు.

కరాచీలో జరిగిన సియాటో కౌన్సిల్ సమావేశం అటువంటి ప్రయత్నాన్నే సూచిస్తూంది. సుమారు ఒక ఏడాది క్రితం ఆగ్నేయ ఆసియాలో పశ్చిమ రాజ్యాలదురాక్రమణ కూటమి వొకటి నెలకొల్పబడింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ యివి అందులో పాల్గొనే ప్రధాన దేశాలు. కరాచీ సమావేశానికి ముందూ, సమావేశం జరుగు తున్నప్పుడూ పశ్చిమ దేశాల పత్రికలు, ముఖ్యముగా అమెరికన్ పత్రికలు, ఆగ్నేయాసియాను రక్షించవలసిన అవసరం ముందని, కేవలం యీ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకునే సియాటో నెలకొల్పబడిందనీ నిరూపించడానికి సాయశక్తులా ప్రయత్నిస్తూ వచ్చాయి.

అయితే ఆగ్నేయ ఆసియాకు ప్రమాదం కలిగిస్తున్నదేమిటి? ఈ ప్రశ్నకు సమాధానమివ్వడంలో సియాటో నిర్మాతలు "పశ్చంనకు కార్యకలాపాల" గురించి అస్పష్టపదాలు ప్రయోగిస్తున్నారు, లేదా చిట్టచివరకి, బూటకపు "కమ్యూనిస్టు ప్రమాద" మని తుప్పుపట్టినదాన్నాలోకు సిద్ధాంతాన్ని వల్లిస్తారు. అయితే, తమకు నిజంగా ఏదైనా ప్రమాదమున్నట్లయితే అది "యుద్ధానికి చేరువగా" నున్న అమెరికన్ పదేశాంగ విధానమూ, వలసరాజ్యాలను కబళించాలనే దాని ప్రయత్నాలేనని ఆగ్నేయ ఆసియాలోని అత్యధిక సంఖ్యాక దేశాలు తుది అభిప్రాయానికివచ్చాయి. లోకవిదితమైన కొన్ని యిదార్థాలనుచూస్తే చాలు యిది- పరిహాసంగాను, వైపరీత్యంగాను కాదని తెలుస్తుంది.

సియాటోలో సభ్యత్వమున్న ఎనిమిది దేశాలలోనూ అయిదుదేశాలు ఆగ్నేయ ఆసియాకు దేలకొదిమళ్ళదూరానగలఆసియాయేతర దేశాలు. ఆసియాదేశాల జాతీయ సంపదలను నిరాటంకంగా తాము దోచుకోగలిగిన రోజులకు సంబంధించిన "మధుర"స్మృతుల ద్వారామాత్రమే వాటిలో చాలాదేశాలకు యీ పాంతంతోసంబంధమున్నది. కొన్నిసియాటో దేశాలు యీనాటికీ యీ పనిచేస్తూనే వున్నాయి- బ్రిటన్ వలసలుగల జాతరాజ్యం- ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ దేశాలు చాలకాలం నుండి బ్రిటన్, అమెరికాలతో సన్నిహిత సంబంధం కలిగివున్నాయి; యిక అమెరికా వలన పెత్తందార్ల శిబిరంలో సర్వ సాధారణంగా వచ్చింది, యిన్నిమా వుంటూంది.

సియాటో దేశాలలో మూడు మాత్రమే- థాయ్‌లెండ్, ఫిలిప్పైన్స్, పాకిస్తాన్-ఆసియాదేశాలు, అయితే యివి యీ సంస్థ వ్యవహారాలను నడపడంలేదు- దానికి ఆసియా వాళ్ళెవరూ న్నివ్వడం మాత్రమే వాటిపని సియాటోవ్యూహం అమరికాచే నిర్ణయింపబడుతూందనీ యీ సంస్థయొక్క నిజమైన సైనికశక్తి అమెరికన్ వాయుధ బలాలలోనే యిమిడివుందనీ చాలసార్లు అమెరికన్ పత్రికలు ప్రగల్భాలువలికేయి. అమెరికా వొత్తిడివలన సియాటో దేశాలు "బలాఢ్య స్థానాల" విధానాన్ని కూటంగా అమలు జరుపుతున్నాయన్నది అందరికీ తెలిసిన విషయమే. ఈ కూటమిలోని దేశాలు అయిత అయిష్టాన్ని పాటించాలనీ, సైనిక సన్నాహాలను తీవ్రతరం చేయాలనీ వొత్తిడి చేస్తున్నది అమెరికాయే.

అమెరికన్ పాలక వర్గాలు ఇతర పశ్చిమ రాజ్యాల పాలక వర్గాలు యీ విధానాన్ని ఎందుకు అనుసరిస్తున్నాయో తెలుసుకోవడం కష్టంకాదు- ఆసియా దేశాలమీద ఒత్తిడి తీసుకురావడానికి, ఆసియాలో తమ కీలక స్థానాలను బలపర్చుకోడానికీ, ఆసియాలోని అపారమైన సహజ సంపదలను చేజిక్కించుకోడానికీ సియాటోను ఉపయోగించాలని వారు ఉద్దేశిస్తున్నారు- ఆగ్నేయ ఆసియాలోని ప్రధాన దేశాలైన ఇండియా, ఇండోనేసియా బర్మా దేశాలు సియాటోలో చేరడానికి నిష్టం గానిరాకరించాయంటే యీవృచ్చికంకాదు; ఎందుకంటే యీ సంస్థయొక్క దురాక్రమణ స్వభావాన్ని అవి అతిత్వరగా కనుగొన్నాయి-

ఈ కూటమిలో చేరడం వల్ల, అందువల్ల కలిగే దుష్ఫలితాల వల్ల అనంతృప్తి, సియాటోలో సభ్యత్వమున్న ఆసియాదేశాలలో వ్యాపిస్తూంది కూడా.

"పాకిస్తాన్ టైమ్స్" పత్రిక, ప్రస్తుతం పాకిస్తానీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ఖండిస్తూ, అది దేశపు జాతీయ ప్రయోజనానికి తీవ్రమైన నష్టం కలిగిందంటలి, పాకిస్తాన్ తన మిత్రులను పోగొట్టుకోవడానికీ, యిరుగు పొరుగు దేశాలతో దాని సంబంధాలు తీవ్రతరం కావడానికీ అది కారణమైందనీ యిటీవల వ్రాసింది. పాకిస్తాన్‌లోని ప్రశాంత చిత్తులైన వారు, పశ్చిమ రాజ్యాలతో పొత్తువల్ల పాకిస్తాన్‌కు మేలుకంటే కీడే ఎక్కువని యిప్పుడు స్పష్టంగా గుర్తిస్తున్నారు, అని యీ వార్తా పత్రిక వ్రాసింది- సరిగదా, పశ్చిమ రాజ్యాలతోకలిసి సియాటోఎంటి కూటాలలో పాల్గొనడం ఫలితంగా అనేకక్లిష్టపరిస్థితులుఉద్భవించాయి.

సియాటోలో చేరిన ఆసియా దేశాల పరిస్థితి బాగా దెబ్బతినడం మాత్రమే కాదు- ఈ సంస్థలో అవి పాల్గొనడం, వాటి ఆర్థికపరిస్థితి దిగజారిపోవడానికీ, ధరలు విపరీతంగా పెరగడానికీ దారితీసింది- ఇంతకు మునుపే పాడుగావున్న పాకిస్తాన్, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్ పరిస్థితి వాటిపై సియాటో నిర్మాతలు అదనంగా సైనిక బాధ్యతలు పెట్టడంవల్ల మరింతతీవ్రతరమైంది- దీనికి సంబంధించిన సమాచారాలు అందరికీ తెలిసినవే- కాబట్టి వాటి నిక్కడ పేర్కొనవలసిరాదేమో- అన్నిదేశాల పత్రికలు వాటినిఅనేకసార్లు వ్రాశాయి- థాయ్‌లెండ్ వార్తా పత్రిక "బిజీమాయ్" వ్రాసిన ప్రకారం, సియాటోలో చేరడం యీ దేశపు విదేశ ఋణాలు పెరగడానికి దారితీసింది. దేశంలో మొత్తం ఆర్థిక పరిస్థితిని మరింత పాడుచేశింది

సియాటోలో పాల్గొనేదేశాలలో తెలువడే యీ భావాలు అమెరికన్ పాలకవర్గాలకు నచ్చకపోవడంసహజమే. ఎందుకంటేసియాటో ద్వారా యీ దేశాల భౌతిక మనుష్యసంపదలను తమ స్వార్థానికి ఉపయోగించుకోవాలని ఆ వర్గాలు ఉద్దేశిస్తున్నాయి. అందరికీ తెలిసిన అమెరికన్ సెనేటర్ జాక్సన్ యీ సందర్భంలో ఆసియాలో 'స్థానిక సేనల' తర్ఫీదును తీవ్రం చెయ్యాలని ఉద్ఘాటించాడు. ఆసియాలో చాలమంది ప్రజలు మన తుపాకులను ధరించేటట్టు మనం చేయలేకపోతే చివరికి ఆ భారం మనమీదే పడుతుంది అని ఆయన అన్నాడు.

అయితే సైనిక కూటాలనుగూర్చి చేసే విధ్వంసపట్ల ఆసియా దేశాలలో పెచ్చుపెరుగుతూన్న అసంతృప్తివల్ల అమెరికన్ పాలకవర్గాలు యిప్పుడు యీ కొత్త పరిస్థితికి అనుగుణంగా తాము మనుసులుకుంటూ నిర్మించబడుతూన్న సైనిక కూటాల నిజలక్ష్యాలను అన్ని పక్షాలా మరుగుపర్చవలసి వచ్చింది- ఈ నాడు తరుచుగా వినవస్తున్న సియాటో యొక్క బూటకపు ఆర్థిక లక్ష్యాల గురించిన మాటలను యీ దృష్టిలోనుండే చూడాలి. ఇప్పటికిముందే సియాటో 'ఒక ఆర్థిక సంస్థ' తప్పకుండా కొనసాగే దేశాలను నమ్మించడానికి కరాచీ సమావేశానికి ముందే అమెరికన్ ప్రచారం ప్రారంభమైంది- ఈ కమిటీ ఎవరినైనా మోసపుచ్చడం సాధ్యంకాదు. పశ్చిమ రాజ్యాల యుద్ధోన్మాదకూటమి సియాటో కార్యకలాపాలవల్ల ఆసియా దేశాలలో ఎక్కువవుతూన్న వ్యతిరేకతపై విజయానికి సున్నిష్ట నివర్మణం.

సుల్తాన్‌బజారు ప్రభుత్వ హైస్కూలు

హైదరాబాద్, మార్చి 18
సుల్తాన్‌బజారు ప్రభుత్వ హైస్కూలు 92 సంవత్సరాలను పూర్తిచేసుకొని 93 సంవత్సరంలో ప్రవేశించినది. ఇందలి విద్యార్థులు ఉపాధ్యాయులు కొయకష్టం విలువను బాగా ఎరుగుదురు. వీరు తమ తమ గదుల శుభ్రంచేసి సున్నంకొట్టారు. పాఠశాలయొక్క అన్ని తలుపులు కిడికీల రిపేరు చేయుటకై విరాళాలు గూడా ప్రోగుచేశారు. శ్రమదానములో వీరు యెక్కువ శ్రద్ధ చూపుతున్నారు. హైదరాబాద్‌లో నిర్వహింపబడే సోషల్ సర్వీస్ శిక్షణ శిబిరంలో వీరు పాల్గొనగలరు.

కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్

హైదరాబాద్, మార్చి 18
వినియోగదారులను అక్కుకరంపన్ను బాధనుండి తగ్గించుటకై రాష్ట్ర ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్‌ను మందులను అవసర వస్తువులక్రింద చేర్చాలని కెమిస్ట్సు మరియు డ్రగ్గిస్టు అసోసియేషన్ సూచించినది.

రాష్ట్రంలో అంటు వ్యాధులు

హైదరాబాదు, మార్చి 18
ఫిబ్రవరి నెలలో గత మాసము ప్లేగు వ్యాప్తిపోకలేదు. రాయచూర్ మహబూబ్ నగర్ జిల్లాలలో ఫిబ్రవరి నెలలో కలరా 101 కేసులకి 42 మంది చనిపోయారు. అనవరి నెలలో కలరా 15 మందికి కాగా అరుదురు మరణించి ఉండిరి. అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రక్షక చర్యలుతీసుకొన్నబడుతున్నవి.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారం, మార్చి 20

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా; 7-15 ఎమ్. లక్ష్మణాచారి, 7-45 క-వా; 8-00 అం-వా; 8 15 హిం. వా; 8-30 భజన్, 8-45 గ్యాసిసింగ్, బృందం: భజన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భక్తిలహరి (రికా), 12-50 సు-వా; 1-00 నాట్, కవాలి (రికా), 1-10 గీతమాధురి (రికా), 1-50 తె-వా; 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 భజన్, 5 45 గ్యాసిసింగ్, బృందం: భజన్, 6-00 మరాటీలో కార్యక్రమము, 6-30 నాట్, కవాలి (రికా), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ గీతావళి, 7-00 తె-వా; 7-15 గ్రామసీమ పశుసంరక్షణ: హైదరాబాద్‌లోపశువుల సంతలు ప్రసంగము ప్రగతినివేదిక వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము, 7-45 గ్యాసిసింగ్, బృందం: భజన్, గీత్ 8-00 గ్రామ పంచాయితీలు: సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమము ప్రసంగము వెంకట వాణేశ్వర్ బోసి 8-15 మీ ఉత్తరాలకు జవాబులు, 8-20 గీతావళి, 8-30 టి. వార్తాసారధి: వేణువు, 9-00. అం-వా; 9-15 ఉ-వా; 9-20 కళ్లోల్ నాటిక (హిందీ) వంగమాతృక: ఇంద్రనాథ్ దాస్ గుప్తా అనువాదం: శుకదేవ్, 10-10 భజన్, 10-30 ప్రసారసమాప్తి.

ఆర్. టి. డి. ఉద్యోగుల డిమాండ్లు

మధ్యవర్తిత్వానికి నివేదించాలనియూనియన్ కార్యదర్శి అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 18
ఆర్. టి. డి. లోగల దాదాపు అరువేల ఉద్యోగులయొక్క అవసరాలకు సమన్వయ విషయమై పరిష్కారానికిగాను మధ్యవర్తిత్వమును జరిపింపవలసినదిగా హైదరాబాద్ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్టు ఉద్యోగుల సంఘం వాదించినది.

ఈ సంఘ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రావు ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆర్- టి. డి. ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారానికై న్యాయస్థానానికి పోదలవడం లేదనీ ఎందుకనగా ఎక్కువకాలం, డబ్బు ఖర్చుతోనూ సమస్యా పరిష్కారానికి పట్టగలదని అందువల్ల మధ్యవర్తి తీర్పును కోరుతున్నామని అన్నారు. కార్మికులు తలచిన పక్షంలోనమ్మెనేయగలరు. కాని అందువల్ల పరిశ్రమకు నష్టం కలుగగలదు కావున ఇతర మార్గాల ద్వారా తమసమస్యను పరిష్కరింపవుద్దేశిస్తున్నాం మేము అని తెలిపారు శ్రీ దేశాయి-

ఆర్. టి. డి- ఉద్యోగులు ప్రాతిపదిక వేతనంలో కరువుభత్యంలోని సగభాగాన్ని కలుపాలనిఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగులకు ఉన్నట్టు సెలవు సౌకర్యాలు అధికంగా ఉండాలని రన్నింగ్ స్టాఫ్‌కు వారానికి నాలుగు గంటలేపనిఉండాలనియూనిఫారములనప్పయిచేయాలనికోరారు. పనివారల ఇబ్బందులతీర్చకపోవడం వల్ల మేనేజమెంటుపై వారికి అసంతృప్తిపెచ్చుతున్నది- ప్రభుత్వం వీరి డిమాండ్లనుమధ్య వర్తిత్వానికినివేదించకపోయినట్లే నమ్మెమినహా ఇంకో మార్గం మాకు కానరావడంలేదు-

అఖిల హయిద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 18
అఖిల హైదరాబాదు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ హిమాయత్ నగర్‌లోని కేంద్ర కార్యాలయంలో మార్చి 23 నుండి 25 వ తేదీవరకు సమావేశ మవగలదు-

ముఖ్యమంత్రి తిరిగి రాక

హైదరాబాద్, మార్చి 18
ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు ఢిల్లీనుండి నేడు హైదరాబాద్‌కు తిరిగివచ్చారు-

సహకార పాఠశాలల లెక్చరర్లు

రెండురోజుల సమావేశపు నిర్ణయాలు

హైదరాబాద్ మార్చి 18
సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్‌లో రెండు రోజులపాటు జరిగిన ప్రాంతీయ సహకార శిక్షణ పాఠశాలల లెక్చరర్ల సమావేశమందు ఈ పాఠశాలల ఉద్యోగ బృందము మరియు విద్యార్థులు ప్రతినెల స్థానిక భారత సేవక సమాజ కన్వీనర్‌ను సంప్రదించి కొంతశ్రమదానాన్ని చేయాలని నిర్ణయించబడినది.

విద్యార్థులకు 2 నెల్ల థియరేటికల్ మరియు 15 రోజుల ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలనికూడ ఈ సమావేశములో నిర్ణయించబడినది. ఈ పాఠశాలలందు శిక్షణ పొందవచ్చు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఫీజు ఏమి తీసుకోరాదనికూడా ఆదేశింపబడినది-

హైదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం

హైదరాబాదు, మార్చి 18
భారతప్రభుత్వ